A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

MAHĀMAHŌPĀDHYĀYA VIDYĀVĀCASPATI

S. KUPPUSWAMI SASTRI, M.A., I.E.S. (*Retired*)

Curator, Government Oriental Manuscripts Library and Professor of Sanskrit and Comparative Philology, Presidency College, Madras (Retired)

AND

VIDYĀSĀGARA VIDYĀVĀCASPATI

P. P. SUBRAHMANYA SASTRI, B.A. (Hons.) (Oxon), M.A , M.R.A.S.

Curator, Government Oriental Manuscripts Library, and Professor of Sanskrit and Comparative Philology, Presidency College, Madras

(*Prepared under the orders of the Government of Madras*)

Volume VI—Vacanakāvyas

MADRAS

PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS

1937

CONTENTS.

VACANA KĀVYAS.

Name of Work.	Numbers.
Uttaragōpura Kathapaṭṭu	1396–1399
Uttararāmāyaṇa Saṅgrahamu	1400
Kāmarūpakatha	1401–1403
Kāśikavacanamulu	1404
Kāśimahimārtha darpaṇamu	1405, 1406
Kāśiyātrācaritra	1407
Kṛṣṇārjunasamvādamu	1408
Kadārēśvara Vrata Katha	1409–1411
Kraistavamatagranthamu	1413
Gōvyāghracaritra	1414–1416
Chitrakathāvivaraṇamu...	1417
Tōtínāmā—Cilukakathalu	1418, 1419
Dilārāmkatha	1420, 1421
Pañcatantrakatha	1422, 1423
Battisuputrikathalu	1424
Betāḷapañcavimśati	1425–1431
Bhavānimanōharavacanamulu	1432–1439
Bhāgavata Sāramu	1437
Bhāratakathā sūci	1438
Bhāratakathāsaṅgrahasūci	1439
Bhārata Sivitri	1440—1442
Bhōjarājīyamu	1443—1446
Bhōjarājīyamu (prose)	1447, 1448
Madhuramangāpumścalilīlāvliāsamu	1449
Ranganādhōttara Rāmāyaṇakathāsūci	1450
Vacanabhāratamu	1451
Vikramārkunikathalu	1452
Vinōdakathalu	1453
Viṣṇupurāṇamu	1454
Vēnkatācalamāhātmyamu (prose)	1455
Vēnkatēśvaravacanamulu	1456, 1457
Summary of the old Testament History	1412
Śaṭhakōpavinnapamulu	1458
Śukasaptati	1459—1462
Srīrangamāhātmyamu	1466
Simhagirinarahari Vacanamulu	1464
Hālāsyamāhātmyamu	1465, 1466

INTRODUCTION.

Five volumes of "A Descriptive Catalogue of Telugu Manuscripts" in this Library have already been published and this forms the sixth volume. The first volume deals with Itihāsa, Purāna and Māhātmyas; Volumes II, III and IV deal with Prabandhas and Volume V deals with Grammar, Prosody and Lexicography. The sixth volume deals with Telugu prose works which are pre-eminently literary in character.

The sixth volume contains seventy-one manuscripts in all, out of which there are only thirty-five Mahākāvyas, the rest being two or more copies of one and the same work. These exhibit the development of the Telugu prose style of the time. For most of the works the authors are unknown.

The prose works in Telugu can be broadly divided into two classes according to their style, namely classical (Grānthika) and popular (Vāḍuka or Vyāvahārika). These two types of composition are seen to co-exist from the earliest period of Telugu prose literature. In this connection attention is invited to the article published by Vēṭūri Prabhākara Śāstri under the head "Āndhravacana Kāvyamulu" in the Telugu Academy Journal, Volume I, pages 88 to 104 for fuller details.

The earliest Telugu prose writer is one Kṛṣṇamācārya whose work known as Kṛṣṇamācāryavacanamulu bears the No. 1464 in this volume. He is referred to as a great prose writer of repute adorning the Court of Kākatīya Pratāparudradēva at Ēkaśilānagara (Warrangal) vide Ēkaśilānagaravṛttāntamu No. 13–4–30 fol. 226.

The prose works described in this volume deal with Purāṇas, māhātmyas, stories illustrating religious ceremonies, humorous stories, works of praise and censure, novels and accounts of travellers. Attention is drawn below to a few of the important works described in this volume.

Bhāgavatasāramu, D. No. 1437. The well known Timmana of Puṣpagiri is the author. The work is a summary of Bhāgavata Purāṇa. The Tamil prose Bhāgavata described under No. 432 of the Tamil Descriptive Catalogue, by Araśūru Emmavādyar Cinnayya is a translation of the work under notice.

Venkaṭēśvaravacanamulu, D. No. 1456. Among the five kinds of prose mentioned in Lakṣaṇaśirōmaṇi (R. No. 679), namely Gadya, Birudugadya, Cūrṇika, Vacanamu and Vinnapamu, the work under notice is an example of the last variety. Works like Śaṭhakōpavinnapamulu (D. No. 1458) Bhavānīmanōharavacanamulu (D. No. 1432), etc., also come under this class and they are generally known as *Vinnapamulu*. Some of these Vinnapas resembling Tagore's Gītāñjali are very appealing.

Nīlagiriyātrācaritra, D. No. 1466 (*b*). This is an account of the journey made by one Kōlā Śēṣacalakavi to Nilagiri in 1846. In a highly classical language it describes the condition of Nilagiri in those days and the experiences that one had to undergo on the way to that place. The work has been dedicated to one Gōde Jaggarāju.

Madhuramangāpumścalīlīlavilāsamu, D. No. 1449. This describes the low standard of morals in the Courts at Tanjore ānegondi, Madura, Pudukkota, Mysore, etc., in those days. It appears to be a historical account and it may be of some use to the students of History.

Kaśiyātrācaritra, D. No. 1407. This is a description in popular language of the pilgrimage made by Ēnugula Vīrāsvāmi, the author, in 1830 to the various places in Northern India. It contains brief histories of all the Hindu holy places, rivers, etc. Several observations are made on the castes and customs, laws and Governments of the places.

Government Oriental Manuscripts Library, Madras,
23rd February 1937.

P. P. S. Sastri,
Curator.

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS.

VOLUME VI.

VACANAKĀVYAS.

No. 1396. ఉత్తర గోపుర కథపట్టు.

UTTARAGŌPURA KATHAPAṬṬU.

Substance, palm-leaf. Size, 12 × 1¼ inches. Pages, 17. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

This is apparently a portion taken from the Rāmāyaṇa written in prose. The story herein relates to Rāvaṇa's repentance when he sees from the northern tower of Laṅka, Rāma followed by the army of Vānaras, camping on the Suvēlācala. The name of the author is not known.

Beginning :

వ. అయ్యవసరంబున దశకంధరుండు తన ప్రధాని వర్గంబులం బిలిపించి యిట్లనియె. అదె సువేలాచలంబున రాఘవేశ్వరుం డబ్ధిదాఁటి మర్కట బలంబులతో వచ్చి విడిసెనని శుకసారణులు మాకుం జెప్పిరి. మీరా రామబలంబులు ఇవ్వలికి రాకుండ నాఁగెదమని నాతోనాడిన పౌరుషంబులు వీటింబోయెను. ఇంక మిమ్మేమన నేర్తు మీరు నెఱుంగకున్నారె? మమ్ము నొల్లకున్నారు గాక యనుచు రావణుం డప్పుడు రాముడు సువేలాచలంబుననున్న తెఱంగు చూతము రండనుచు నవబ్రహ్మలు నేకాదశరుద్రులు ద్వాదశాదిత్యులు అష్టదిక్పాలకులుం బెట్టిన గండపెండేరంబు డాకాలంబెట్టి దిగ్విజయంబున దిక్కులు సాధించి యీరేడు లోకంబులు గెలిచి దేవగంధర్వ మనుష్య నాగబలీంద్రులు మొదలుగాఁగల వారిచేత గొనితెచ్చిన భూషణంబులు పూచి కరముల రత్నకంకణములు దొడిగి వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగ మాణిక్య నవరత్న ఖచితంబైన పదకంబులు దశకంఠంబులం జేర్చి—

End :

రావణుం డతనిఁ గోపించి యిట్లనియె. మున్ను శుకసారణులు రామ గుణ బల పరాక్రమంబులు చెప్పిన తెలియనైతి. ఆతడే ధర్మిష్ఠ, ఆతడే ఆదిమూర్తి, ఆతఁడే సత్య

సంధుండని నేఁడు నిక్కంబెఱింగితిమి. ఆతఁడే సర్వలోక రక్షకుండు. ఆతఁడే సర్వజీవ దయాపరమూర్తిగాక ఆశరంబులు ఛత్రచామరాలవట్టి ధ్వజంబులపై వచ్చెఁగాక యొక యించుక వంచివేసెనాయెనా తమందఱ శిరంబులు కరంబులు కత్తరించిపోవును. ఆతఁడే దైవంబు, ఆతడే అనాథరక్షకుండు, ఆతడే సర్వాంతర్యామి, ఆతడే అణురేణు తృణకాష్ఠ జలసమృద్ధియని నేఁడు నిక్కంబెఱింగితిమి. అని గోపురంబు డిగ్గి చనుచు "నా వెంటవచ్చిన వారెల్ల రండు. రానివారెల్ల మన విభీషణుండు పోయిన త్రోవనె పోం" డనుచు రథంబెక్కి పురంబునకు వచ్చునపుడు రాజమార్గంబున స్త్రీ జనంబులు చూచుచునుండ లజ్జితుండై తలవంచుకొనుచు లంక వదిలంబని యప్పగించి యావృత్తాంతంబులు మండోదరికోడఁ జెప్పుచుఁ జెక్కిటఁజై చేర్చుచు రాముగుణపరాక్రమ పౌరుషంబులు గొనియాడుచు చింతింపుచుండె. నంత రాఘవేశ్వరుండు సంతోష హృదయుండైయుండె నయ్యవసరంబున.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది వచనరూపమునసున్న యొక రామాయణకృతిలోని యేకదేశమై యుండును. రావణానుజుఁడు లంక యుత్తర గోపుర మధిరోహించి వానరసేనతో వచ్చి సువేలాచలమున విడిసిన శ్రీరామాదులనుజూచి అనుతాపము నెందు కథపట్టు మాత్రమిది ; కర్త పేరు తెలియరాదు.

గ్రంథాదిని మూఁడు పుటలలో కన్నడ వచనమున ఔషధయోగములు గొన్ని కలవు.

No. 1397. ఉత్తరగోపుర కథపట్టు.
UTTARAGŌPURA KATHAPAṬṬU.

Substance, palm-leaf. Size, $9\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 21. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1398. ఉత్తర గోపుర కథపట్టు.

UTTARAGŌPURA KATHAPAṬṬU.

Substance, palm-leaf. Size, 14⅞ × 1⅝ inches. Pages, 12. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 65*a*. The other works herein are—Pāṭalu, 1*a*, Rāmacandrāṣṭakamu 51*b*, Pāṭalu 52*b*, Pāhirāmaprabhūśatakamu 57, Pāṭalu 62*b*, Tripurasamhāramu 71*a*, Pāṭalu 73*a*, Śaṭhakōpavinnapamulu 77*a*, Pāṭalu 79*b*, Kṛṣṇāṣṭōttaraśatanāmāvali 82*b*, Simhagirinaraharivacanamulu 84*b*, Rāmāyaṇasīsamālika 93, Rāmacaturvimśati 102*a*, Guttenadīvi Rāmāyaṇamu 109*a*.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువారిది.

గ్రంథాంతమందీక్రింది వ్రాంతకలదు:—

"గోడుగుల వచనం సూలి వీరేశ అనేవాడు వ్రాసి కూనంరెడ్డి రామకృష్ణమ్మ గారికి శ్రీరామార్పణంగా ఇచ్చెను."

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1a పాటలు, 51b రామచంద్రాష్టకము, 52b పాటలు, 57a పాహిరామ ప్రభూ శతకము, 62b పాటలు, 71a త్రిపుర సంహారము, 73a పాటలు, 79b పాటలు, 82b కృష్ణాష్టోత్తర శతనామావళి, 84b సింహగిరి నరహరి వచనములు, 93a రామాయణ సీసమాలిక, 102a రామచతుర్వింశతి, 109a గుత్తెనదీవి రామాయణము.

No. 1399. ఉత్తరగోపుర కథపట్టు.

UTTARAGŌPURA KATHAPAṬṬU.

Substance, palm-leaf. Size, 15⅞ × 1¼ inches. Pages, 18. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing fair and free from mistakes.

Begins on fol. 10*a*. The other works herein are Pāṭalu 5*a*, Rāmēśalingadaṇḍakamu 19a, Kuravañci 21a, Samartalakṣaṇamu 25*b*, Hanumaddaṇḍakamu 29a, Pāṭalu 38a.

Complete.

Same work as the above.

(బి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వవర్ణిత గ్రంథమే కాని కొన్ని పాఠభేదములు గలవు.

గ్రంథాంతమందీ క్రింది వ్రాఁతకలదు :—

"పింగళనామ సంవ్వత్సర ఆశ్వీజ బ 11 లు యిందువారం గోలి వీరన్న ఉత్తర గోపురం రాణఋండు వచ్చుట వచనం.

ఇందీ గ్రంథాంతరములు గలవు." 5a పాటలు, 19a రామేశలింగ దండకము, 21a కురవంజి, 25b సముద్రలక్షణము, 29a హనుమద్దండకము, 38a పాటలు.

No. 1400. ఉత్తరరామాయణసంగ్రహము.

UTTARARĀMAYAṆASAṄGRAHAMU.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8$ inches. Pages, 24. Lines, 28 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad.

Begins on fol. 1*a*. The other work herein is Mahābhāratakathā-saṅgrahamu 22*a*.

Contains only the first 19 Sargas.

A rendering in colloquial prose of the Ranganāthadvipadōttara Rāmāyaṇamu. The name of the author is not known.

Beginning :

విష్ణుపదభక్తుడై గోనవంశజుడైన కోటగన్నక్షితీంద్రునికిన్ని అతని భార్యయైన అన్నమాంబికకున్ను కుమారుడైన బుద్ధరాజు తెనుగుయందు రామాయణం ద్విపదగూాను ముగా చెప్పి లోకములో సమస్తజనులు తన్ను నుతించగా తన మనస్సులో దలంచిన వాడై యిష్టదేవతాధ్యానము జేయగా విష్ణుప్రసన్నుడై నీవు నాకు భక్తుడవైనందున నీ భక్తి గ్రహిస్తిని, నీకోర్కె నీ కుమాళ్ల కాజ్ఞాపించి నీవు మావెంట వైకుంఠమునకు రమ్మని ఆవిష్ణువంతర్ధానమైనంతట ఆ బుద్ధరాజు మమ్మున పిలిపించి తా నారంభించిన యీ కథ సమస్తజనులు కొనియాడేటట్టుగా మధురవాక్యములచేత రచించుండని చెప్పిపంపగా

. . . . .

End :

ఈరీతున పలికిన రావణు మాటలు విని వాలి కోపించి యీ రావణుని తీసుక పోయి అంగదుని తొట్లమీద వినోదార్థముగా కందకమురీతిగా కట్టినంతట వాడు తన గర్వమునువిడిచి వాలిని స్తుతించి అగ్నిసాక్షిగా అతనితో సఖ్యముచేసి అతని శలవును పొంది కిష్కింధ వెడలినవాడై భూమి సంచరిస్తూ వొక వనభూమిలో నారదునిజూచి

నమస్కరించి యీ వనమునకు మీ రేల వత్తిరని అడుగగా నారదుడు మహాబలపరాక్రమశాలివైన నీకు మర్త్యులతోటి యుద్ధమేమునకు యముని లోకమునకుపోయి యముని జయించినట్లైతే సమస్తలోకములనున్ను గెలిచినట్టేనని నారదునిచేత ప్రేరేపకుడై యమలోకమునకు వెళ్లిననుట. (390 సైడువరకు).

(వి-శి.)—

అసమగ్రము. తొలి 19 సర్గములకు మాత్రము గలదు. వ్రాఁత యొకమాదిరిగానున్నది. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది రంగనాథద్విపదోత్తరరామాయణము ననుసరించి వాడుక భాషలో రచింపఁబడిన క్లిష్టవచనరచన. కర్త పేరెఱుఁగరాదు.

ఇందే గ్రంథాంతరము గలదు. 22*a* మహాభారకథాసంగ్రహము.

No. 1401. కామరూపకథ.

KĀMARŪPAKATHA.

Substance, paper. Size, 8 × 6¼ inches. Pages, 145. Lines, 35 on a page. Character Telugu. Condition fair, but the papers are very thin, and the letters not clear and not easily readable. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

This is similar to Kambukandhara-Caritra and from the language and the style, it is presumed that Taḍakamaḷḷa Kṛṣṇarāyakavi is the author of this work also.

Beginning :

వ॥ లోకంబునంగల వింతవింతలగు వృత్తాంతంబుల నుగ్గడించువారును, జనుల బుద్ధి వివేకంబులను నుద్యానవనంబులకు దోహదం బొనర్చు వనపాలకులనందగువారును, అచుంబికంబులగు పూర్వవృత్తాంతంబుల నన్నిటిని నిజమనీషాముకురంబునం బ్రతిఫలించుటం జేసి తద్వృత్తాంతంబుల నాధునికభావిజనంబులకుం దెలిపి వారల బుద్ధిమాలిన్యంబులం బెడఁబాపు నుపకారులును, మనీషయను నంగనకుఁ స్వకీయవాగ్వైఖరులను భూషణంబులచే నలంకరించెడువారును నగు పూర్వకథకులచే నిట్లు వివరింపఁబడియె.

తొల్లి యార్యావర్తదేశంబునం గల ప్రసిద్ధనగరంబులలోన నీతి ప్రసిద్ధి వహించినది కిమ్మీరనగరంబు గలదు. అందు . . . . రాజరాజప్రవరుండను సార్వభౌముండు గలండు.

అట్టి కుమారోదయంబువలన జన్మరాజ్యాదులగు సప్తాంగంబులును నప్పుడ యుద్ధయించిన కరణి నతికుతూహలియగు నారాజన్యమాన్యుం డట్టి సుపుత్రుం దయచే నొసంగిన సర్వశక్తియుక్తుండగు జగదీశ్వరు ననేకవిధంబులం బొగడుచు నిట్టి యభ్యుదయంబునకుం బ్రధానకారణభూతుండగు సంకల్పసిద్ధుం బలువిధంబుల నెన్నుచుం బేదను రూపకోశవిశ్రాణమంగళవాద్యశ్రవణపుణ్యాహఘోషణాదిక్రియావిశేషంబుల నా పురుటి దినంబులన్నియుం గడపుచుండె.

అంత . . . . కామదేవుండనందగియుంటను కామరూపుండను నన్వర్థమంగళనామం బిడిరి.

End :

. . . . మోకాలికి వెడల్పి పెడరెక్కల నంటంగట్టి యునిచిన ప్రజ్ఞాసింహు నింగొనివచ్చి యగపరచి యిందీవజ్రసింహుండు లాతియు జడిపోటుల గమికాండున్న నగుట నితనిం జంపుట యుచితంబనియును మఱియు దేవరకేకపుత్రుండును గర్మప్రధానుండును శూరుండును రాజ్యార్హుండును నగుట నితని సమయించుట యనుచితంబని యూహించి యితని కాలినరంబులం దొలంగించి యిందుం గొనివచ్చితిననియు నితని నిట్టుల యింట నునిచి యన్నపానంబు లరయుచు నితని కితరులతోడం గూటమిలేని యట్లు జతనముగా నుంచియుండిన వలయు సమయంబున నరంబుల యిక్కలెఱుంగు వైద్యులచే మరల నితనికి సంచరించునట్లు చేయవలనగుననియు నిప్పుడీతనిపయిం దేవర కెంతకోపంబు గలిగినను జంపం దగదనియు పుత్రజన్మమరణంబులకన్న నొండు సుఖదుఃఖంబు లధికములు గావనియు ననేకవిధంబులం దెలిపి యతని సమయించు తలంపునుండి యారేని యభిప్రాయంబు మరలిచె.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. మిక్కిలి జీలుగైనది. కూర్పులు మార్పులు చాలఁ గలవు. కాగితముల పల్చనచే నీరా కాగితపు రెండు ప్రక్కలకును ఊరి వ్రాఁతనుసరిగా గుర్తింప నీయకున్నది. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

ఇది కంబుకంధర చరిత్రమును బోలిన కల్పితకథ. వ్రాఁతనుబట్టి యిదియు తడకమళ్ల కృష్ణరాయకవి రచించినదిగా గుర్తింపనగుచున్నది. ఈ లైబ్రరిలో ఆయన చేతివ్రాఁత గ్రంథములు పెక్కులుగలవు. మిక్కిలి పెద్దదియగు కల్పితకథ గాన, లిపి కష్టము మీఁదఁ జదువఁదగినదిగా నున్నదిగాన, యిందలికథా సంగ్రహముఁ జెప్పఁగుదుర లేదు. ఇది నేటి నావెలను బోలిన రచన.

గ్రంథారంభమున 'విభవ శ్రావణబహుళ 4 శుక్రవారము ప్రారంభము' అని కలదు.

No. 1402. కామరూపకథ.

KĀMARŪPAKATHA.

Substance, paper. Size, $8\frac{3}{8} \times 6\frac{3}{8}$ inches. Pages, 148. Lines, 37 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, bad and not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. జిలుగుగా అస్పష్టముగానున్నది. తప్పులు లేవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1403. కామరూపకథ.

KĀMARŪPAKATHA.

Substance, paper. Size, $8 \times 6\frac{3}{8}$ inches. Pages, 78. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొలిపత్రము పోయినది. వ్రాఁత తిన్ననిదిగాదు. తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములున్నవి.

పూర్వమువోలె.

No. 1404. కాశికావచనములు.

KĀŚIKĀVACANAMULU.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 6. Lines, 21 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

This is otherwise known as Kāsikādhīśvaravacanamulu and Śivayōga-vacanamulu. Subjects relating to Śivayōga are described in this. The name of the author is not known.

Beginning:

శ్రీగురుదేవా ! అవ్యయంబైన పరబ్రహ్మపదం బిట్టిదని లోకంబున నెఱుంగుట దుర్లభంబది సద్గురు ప్రసాదలబ్ధంబైన రాజయోగీంద్రుండైన గురుప్రభువుంగలిగిన నది

యతి సులభంబుగా సాధకుండైన యోగీంద్రునకు సిద్ధించు నారాజయోగంబు సాంఖ్యం బును తారకంబును నమనస్కంబును నన మూడు విధంబులైయుండును.

End :

.........వినోదార్థంబు పాంచభౌతిక దేహియుంబోలె జగంబున విహరించు పరమశివయోగీంద్రు చరలింగ పాదారవింద భజనంబు నాయందు వరంబుగాఁజేసి రక్షింపవే శ్రీకాశికాధీశ్వరా !

(వి-వి.)—

అసమగ్రము. రెండు వచనములు మాత్రమున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కాశికావచనములని వాడుక పేరుగల యీ కాశికాధీశ్వర వచనములకే శివయోగవచనములని నామాంతరము గలదు. ఇందు శివరాజ యోగవిషయములు వర్ణింపఁబడినవి. శివస్తుతి కలదు. కర్త పేరెఱుఁగరాదు.

అనేక విషయ లేశములతో కలగలపుగానున్న పుస్తకమున నివి గలవు.

No. 1405. కాశీమహిమార్థదర్పణము.

KĀŚĪMAHIMĀRTHADARPAṆAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 330. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

This is a Telugu translation of Kāśīkhaṇḍa found in the Skāndapurāṇa. From the colophon it is understood that this was first translated into Kannaḍa by Kaḷule Nañjarāja who was the brother of Daḷapati Devarāja, and the son of Vīrarāja and the grandson of Doḍḍarāja, the Commander-in-Chief of Mysore.

Beginning :

ఒకానొక కాశీపట్టణము భూమియందున్నదైనాగానీ, అక్కడ వాసంచేసునుని ఉండేవారికి పునర్భవాదులు లేవు గనుక తాను భూమిగదా అయినాగానీ స్వర్గమందు ఉండేవారికి పునరావృత్తి గలదు. తనయందు ఉండేవారికి పునరావృత్తిలేదు గనుక తాను స్వర్గమునకంటె క్రిందుగా ఉండేటిదయినా మీదనైననుగాని తాను కోటకొత్తళములచేత కట్టబడినదైనా భవబంధములను విడిపించును.

End :

గంగామహిమ చెప్పేటివారికి సకల పాప పరిహారము. మాయామోహితులైన వారికి గంగ యొక్కనది మాత్రమై కనిపించును. జన్మాంతర సంస్కారంచేతను

గంగయొక్క భక్తిదొరకును. ఆ భక్తి గలిగినవారికి బ్రహ్మ అమరావతి పట్టణము మొదలయిన వాటియందు విడిదిచేసికొనియుండును.

Colophon :

ఇది కర్ణాట భాషావిరచితంబుగా మహాశూరసేనాధిప దొడ్డరాజ పౌత్ర వీరరాజ పుత్త్ర దళపతి దేవరాజానుజకళలెనంజరాజ భూపాలుఁడు స్కాందపురాణోక్త కాశీమహిమార్థదర్పణమందు మణికర్ణికోత్పత్తిం జెప్పిన యిరువైయారో అధ్యాయమునకు మంగళము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతములు గలవు.

ఇది స్కాందపురాణమందలి కాశీఖండమునకు వచనరూపమగు నాంధ్రీకరణము. తొలుతఁ గర్ణాటభాషలోఁ బరివర్తింపఁబడి తరువాత తెలుఁగున విరచింపబడినట్లు గద్యముఁ బట్టి తెలియవచ్చుచున్నది. మహీశూరసేనాధిపతియగు దొడ్డరాజు మనుమడును వీరరాజు కుమారుఁడును దళపతి దేవరాజు ననుజుఁడునునగు కళలె నంజరాజ భూపాలునిచే రచింపబడినది.

No. 1406. కాశీమహిమార్థదర్పణము.

KĀŚĪMAHIMĀRTHADARPAṆAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 372. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు కడు హెచ్చు.

పూర్వమువలె.

No. 1407. కాశీయాత్రచరిత్ర.

KĀŚĪYĀTRĀCARITRA.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 8\frac{3}{4}$ inches. Pages, 490. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

The following note appears in the beginning of the work :—

" N.B.—The printed copy is somewhat abridged from the present one; which was presented to me by the author. This manuscript is given at full length; another copy in my library No. 247 is the abridged one—and the printed edition is yet more retrenched. The present Volume is the best of the three; the alterations afterwards made being not always improvements."

" C. P. Brown, 1839."

At the close of the work is made the following note in pencil.

" Examined by Appiah and Vencatrow, Reader."

At the end of the MS. is pasted a private letter of the Author, Ēnugula Vīrāswāmi, dated 15th December 1831, and addressed to Mr. C. P. Brown. In this letter, the author describes the work as follows :—

" During my last travel to Banares I took my route in going thro' Cuddapah, Hyderabad, Nagpore, Jabalpore, Mirjapore and Allahabad. In return I came by Gazpore, ... , Patna, Gyab, Calcutta, Pooree, Ganjam and all the Northern districts, and kept a correct journal of the same. I beg also to inform you that in that journal I have been giving a correct brief histories of all the Hindoo holy places, rivers, etc., and made several observations upon Hindooism, Mahamadism and Christianity, also upon Hindoo mitheology and astronomy. I have also commented shortly upon customs, manners, castes, laws and late Governments of the several places. "

Beginning :

1830 వ సంవత్సరం మే నెల 18 ది కుజవారం రాత్రి 9 ఘంటలకు చెన్నపట్నం వదిలి ప్రయాణమయి మాధవరం అనే గ్రామంలో రాత్రి నిలిచినాను. మాధవరం తండియారుపేటలో ఉండే నా తోటకు మూడు ఘడియలదూరం. కీసీరుభూమి మాధుర్యమయిన ఉదకసమృద్ధికలదు. ద్రావిడవైష్ణవులు కాపురం. కృషిమీద లక్ష్యం లేదు. సమిధలు వగైరా పట్నంలో అమ్ముకుని జీవనంచేసేవారు. దోవలో ఉప్పుకయ్యి ఉన్నది. ఆ వుప్పుకాలువకు వారధి కట్టిఉన్నది. దాటిరావలసినది. 19 ది వుదయాన మాధవరం వదిలి పొళ్లి పాలవాయ సత్రం మార్గంగా వెంకటేశనాయడి సత్రం చేరినాను. అక్కడ తటాకంవున్నది. సత్రం ఖిలమయివున్నది. అంగళ్లు కద్దు. మాధవరానికి, 5 ఘడియలదూరం దోవ సరాళమయిన భండిబాట. ఆరాత్రి పెద్దపాళెం చేరినాను.

End :

జాతులవారి జన బహుళ్యం, విభవం, తెంపు, స్త్రీపురుష సల్లాపాలు, చూడవలిస్తే ప్రతిదినం సాయంత్రంకాలమందు పరంగికొండ శాలలోను సముద్రంవద్ద వాడ రేవుశాల లోనున్న నిలిస్తే వారు అందరు వాహన విశేషాలు ఎక్కివస్తారు గనుక చూచి ఆనం దించవచ్చును. ఇటువంటి రాజధానిలో జగదీశ్వరుడు తరాల వెంబడిగా జీవనం కలుగ జేసి నన్ను నిలిపి ఉన్నాడు. జగద్గురో పాహి. జగద్గురో పాహి. జగద్గురో పాహి.

సమగ్రము. వ్రాంత తిన్నది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు. తమ లైబ్రరిలో 247 నెంబరుతోనున్న ప్రత్యంతరము సంక్షిప్తమయినదనియు, ముద్రిత గ్రంథ మింకను సంక్షిప్తమనియు, ఈ ప్రస్తుత ప్రతి యే అన్నింటికంటె మేలయిన దనియు, 1839 వ సం॥ బ్రౌను దొరగారిందువ్రాసిరి. అప్పయ్య, వెంకటరావు, అను వారిచే నీ ప్రతి పరిశీలింపబడినదట :

1831 వ సం॥ డిసెంబరు 15 వ తేదిని బ్రౌను దొరగారికి గ్రంథకర్తయగు ఏను గుల వీరాస్వామి వ్రాసికొన్నయుత్తర మీ పుస్తకము తుద నదికింపబడియున్నది. అందలి విషయ సంగ్రహ మిది :—

“ నేను కాశికి, కడప, హైదరాభాదు, నాగపూరు, జబల్పూరు, మీర్జాపూరు, అలహాబాదులమీదుగా వెళ్లితిని. గజ్పూరు, పాట్నా, గయ, కలకత్తా, పూరీ, గం జాము, ఉత్తరాది జిల్లాలమీఁదుగా మదరాసుకు తిరిగివచ్చితిని. ఈ యాత్రనుగూర్చి సరియయిన దినచర్య వ్రాసితిని. ఇందు సమస్త హిందూపుణ్య స్థలములయు, నదులు మొదలగువానియు, సంగ్రహచరిత్ర వ్రాయుచు, హిందూ, మహమ్మదీయ, క్రైస్తవమతముల యొక్క హిందూ పురాణ జ్యోతి శాస్త్రికుల విషయములుగూడ చర్చించితిని. ఆయా స్థలముల మతాచార వ్యవహార ప్రాభవములగూర్చికూడ ముచ్చటించియున్నాను. ”

పై పుణ్యతీర్థయాత్ర ముగియుటకు పదునైదు నెలల పదునైను దినముల పదినిమిష ముల కాలము పట్టినదట.

No. 1408. కృష్ణార్జున సంవాదము.

KṚṢṆĀRJUNASAMVĀDAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{4} \times 1$ inches. Pages, 99. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not free from mistakes.

Complete.

The story of the Gayōpakhyāna found in Bhārata is written in this in Telugu prose. The name of the author is not known.

Beginning :

శ్రీకృష్ణ దేవుండొకనాడు ద్వారకానగరంబున సామంతవిద్వజ్జన కవిగాయక సకల జన సైన్యంబులతో పేరోలగంబుగాఁ గొలువుండి ఉబును పోకకుదారుకునింబిలిచి రథ

, మాయత్తంబుసేసి తెమ్మనిన దారుకుండు పరమాయత్తంబున అత్యంత సంతోష కందళితాంతరంగుండై వజ్ర వైడూర్యగోమేధిక పుష్యరాగ మరకతమాణిక్యేంద్రనీల మౌక్తికంబుల చేతఁ జెక్కడబడి చొక్కమై ధగద్ధగాయమానంబైన యటువంటి రథంబునకు శైన్య సుగ్రీవ మేఘపుష్పక వలాహకంబులు చేరి నిలిచియున్న సమయంబున :

End :

వార్లలో దుర్యోధన దుశ్శాసన కర్ణ శకుని సైంధవులకు మనఃఖేదంబులు దోఁప తక్క వార్లకందఱకు చిత్త వినోదంబులనొంది తమ దళంబైన అష్టాక్షోహిణి బలంబు సమకట్టుకొని ధర్మరాజాను మతంబులబడసి హస్తిపురంబునకు గౌరవులు వోయిన అంతట కృష్ణుండు, పుత్రమిత్రభ్రాతృసుహృద్బంధు జనంబులు సహితంబులుగా పాండవులకు హితంబులు పల్కి పురందరనందను సమేతంబుగా తమ దళంబు సమకట్టుకొని ద్వారకానగరంబునకు వేంచేసి సుఖంబుండి రనిన ;

భాగవతములోని భావంబునే కొంత
భాగవతుల కృపను పల్కినాడ
భాగవతులుచూచి పరికించిదిద్దుడీ
భాగవతుల మిమ్ము భజననేతు.

గ్రంథాంతమందీ ప్రతి 'విరోధి సం॥ మార్గశిర శు 13 గురువారము' నాటికి వ్రాయఁబడినట్లు గలదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. భాగవతమందలి గయోపాఖ్యాన కథయిందు వచనరూపమునఁ గలదు. దీనికిఁ గర్త యెవరో తెలియదు.

No. 1409. కేదారేశ్వరవ్రత కథ.

KÉDÁRÉŚVARAVRATA KATHA.

Substance, palm-leaf. Size, 15×1 inches. Pages, 19. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Deals with the procedure for the Kēdārēśvara ceremony which is performed every year on the 9th day of the bright fortnight in the lunar month Bhādrapada.

Beginning :

అనగా, అనగాను కైలాసగిరిమీదను పార్వతీపరమేశ్వరుడు ఏకాంతస్థలవంతమైన యొక శయ్యమీదను కూర్చుండి వుండగాను,...పార్వతీదేవి వుత్తమమైన వ్రతం వొకటి

తనకు చెప్పుమని అడిగిందాయెను. పరమేశ్వరుడు అన్నమాట. రహస్యమైన వుత్తమ . .. వ్రతమన్నది. ఆ వ్రతముయొక్క మాహాత్మ్యం చెపుతా వినుమనెను.

End :

ఋషికన్యకలు నోచగానే పుణ్యవతి భాగ్యవతి నోచినారు. పుణ్యవతి భాగ్యవతి నోచగానే పార్వతి నోచింది. పార్వతీదేవి నోచంగానే ఈ భూలోకం అంతాను ఈ కేదారివ్రతం నోస్తూ ఉన్నాడు. ఈ కేదారివ్రతం నోచినవారికి చెడనిపదవి వచ్చును. పాడి పంటలుగల్గును. ఇష్ట సంపదలు అష్టైశ్వర్యాలు గల్గును. కోరిన కోర్కెలు సఫలం అవును. శ్రీ శ్రీ శ్రీం జేయును. ఈ కథ చెప్పి అక్షింతలు దీవించి యిచ్చేది.

(వి-వి.)—

సమగ్రము-వ్రాత తిన్ననిది-తప్పులున్నవి-శైథిల్యము గ్రంథపాతములు గలవు.

భాద్రపద శుద్ధనవమినాఁడు నోమవలసిన కేదారేశ్వరవ్రత కథా విధానము వాడుక తెలుఁగు వచనమునన్నది. కర్తపే రెఱుఁగరాదు.

No. 1410. కేదారేశ్వరవ్రత కథ.

KĒDARĒŚVARAVRATA KATHA.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 2. Lines, 27 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing; good but full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

ఆదినుండి కలదుగాని అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వముతోలె.

No. 1411. కేదారేశ్వరవ్రత కథ.

KĒDARĒŚVARAVRATA KATHA.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 6. Lines, 22 on a page. Charactes, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Begins on fol. 196*b*. Contains also Dēvakīnandana śatakamu 1*a* and a number of other miscellaneous works,

Complete.

Same work as the above.

Beginning :

కేదారదేవునకు ఆధారంబైన హిమగిరిపర్వతం మీఁద......పరమేశ్వరునకు దేవతలు దండప్రణామంబు చేసి కరములు ముకుళించి దేవ మేము నోచిన నోము ఫలంబున దేవర దివ్యశ్రీపాద పద్మాలుకొలువఁగంటిమి. ఇంకానొక అపూర్వంబైన నోము ప్రసాదింపుమనిన ఆ పరమేశ్వరుండు ప్రసన్నంబై పలికెను.

End :

ఈ క్రమాన నోమినవారలకు రాజ్యాభివృద్ధియు పుత్త్రపౌత్త్రాభివృద్ధియు ధనధాన్యసమృద్ధియు ఆయురారోగ్యాభివృద్ధియు గలిగియుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమిక్కిలి చక్కఁగా నున్నది. తప్పులు గలవు.

భాద్రపద శుద్ధనవమినాఁడు స్త్రీలు నోచెడు కేదారేశ్వర వ్రతమను నోము కథాకల్పమిందు వాడుక భాషలో వివరింపఁబడినది.

ఇందు 1a దేవకీనందన శతకము మొదలుగా చిల్లర విషయము లనేకములు గలవు.

No. 1412. క్రైస్తవపురాణ కథా సంక్షేపము.

SUMMARY OF THE OLD TESTAMENT HISTORY.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 8\frac{1}{4}$ inches. Pages, 598. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

The following note of Mr. Brown is found on a fly leaf in the beginning.

" A summary, in Telugu, of the old Testament History.

This is the first volume and beginning with the book of Genesis, it goes as far as Samuel VIII.

This is somewhat abridged : it is written in easy plain Telugu, though not in a very elegant style. It appears to have been translated by the Roman Catholic Missionaries about the year A.D. 1720. All mention of circumcision is excluded. "

Beginning :

పరలోక భూలోకం సృష్టికర్తలైనవారు నిర్మించిన విధం ॥ యిజరేల్ అనేటువంటి వారుల వేదమందు వ్రాసివున్నది సంక్షేపమూ . . మొదటిఖాండం శ్రిష్టింపు ప్రథమ విశేషమూ ॥ బ్రహ్మాండం కలగించకముందర దేవుండు వకరై తమలో తాామై అనాధితనంగా వుండిన్ని ఆయన తమయొక్క దైవమహిమలు ప్రత్యక్షం చాయ తమరు రొప్పుడున్ను తమ చిత్తములో వుంచివున్న మాత్రికే చొప్పున శ్రిష్టించ యిచ్ఛగించి యిహపరమండలములను శ్రిష్టించగా ఆదియందు పరలోకమున్ను భూలోకమున్ను కలుగ బడెను.

End :

ఈ ప్రకారం యిస్రయేలస్తులు కీర్తి వుద్ధరించుచూ సముయేలుడు వదలని ప్రేమతో యిరువై సంవత్సరములు దనుకా దేవజనమున పరిపాలించిన వెనక అరువైయేండ్ల వృద్ధుండై నట్టి అతడు కార్యకర్తృత్వభారానకుంగి కొమాళ్లమీద సఖంబరువు దించుకొనెను. చిన్న ప్పటినుంచి సన్మార్గ మనుసరిస్తున్న టువంటి మహాత్ముడు పుత్రులయందు గల అవగుణాలు యరుగక జనులలో వార్లకు అధికారమిచ్చిన వెనక ప్రజలు గొణిగి గొణుగుచున్న అతణ్ణి నిరాకరించి రాజు సంస్థాపించమని బలవంత్తం చాయంగా యింక ముందరికి రాజులు కలుగుచున్నారు.

"Here the volume breaks off abruptly. I afterwards obtained another volume of this Abstract translation of the old Testament."

The above note is apparently in the hand of Mr. Brown.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథ పాతములు లేవు. బ్రౌను దొరగారి తెనుఁగు ఇంగ్లీషు టిప్పణి లక్కడక్కడ గలవు. గ్రంథాంత మున 9 పుటల విషయసూచిక గలదు.

ఈ క్రైస్తవ పురాణ కథాసంక్షేపము, ఇంచుమించుగా క్రీ॥ 1720 వ సంవ త్సరమున రోమన్ క్యాతలిక్ మిషనరీలచే తెలుఁగున వ్రాయింపఁబడి యుండుననియు, ఇందు జినీసిస్‌తోఁ బ్రారంభించి నేమియల్ ది యొయిత్ పర్యంతము గల కథ మాత్రమే కలదనియు అనేక విషయము లిందు వదలిపెట్టఁబడినవనియు బ్రౌను దొరగారు వ్రాసి యున్నారు.

No. 1413. క్రైస్తవమతగ్రంథము.

KRAISTAVAMATAGRANTHAMU.

Substance, palm-leaf. Size, 13 × 1 inches. Pages, 60. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Written in the form of a dialogue, it deals with the life and teachings of Christ. How sins are got rid of by repentance is described herein.

Beginning :

లోకంయొక్క పాపాలను పోగొట్టేటివారా నామీదను దయవుండండా! ఏసు క్రీస్తువా లోకంయొక్క పాపాలను పరిహరించెడివారా నాకు నిత్యసమాధానం కట్టడ చేయండా । ఆమెంజేసూ.

ప్రదక్షిణం చేసేటి వగ.

నిజమైన సర్వేశ్వరుడున్ను నిజమైన మనుష్యుడున్ను వకరుగా ఉండేటివారా లోకం రక్షించేటివారా ఎప్పుడున్ను కన్యా స్త్రీ అయిన . . శిష్టమరియమ్మ . . . వుదరములో దిగి . . వుండేటి సర్వేశ్వరా నమ్ము రక్షించవలెనని మనిషి అయితిరి.

End :

గు॥ అటువంటి ప్రతిజ్ఞ గట్టిగావుండవలెననే టందుకు అర్థం యేమి?

శి॥ ఏ దుఃఖంవచ్చినా, ఏ నష్టంవచ్చినా కీర్తి బహుమానం బ్రదుకుపోయినాను. అందఱు విరోధంచేసినాను ప్రాణంసహా పోయినాను తిరిగి పాపంచేసేదిలేదని, మనస్సులో గట్టి సంకల్పంవుంటే అది ఘట్టి ప్రతిజ్ఞ అందురు.

గు॥ అటువంటి ప్రతిజ్ఞ ఫలించేదై వుండవలెననే టందుకు అర్థం యేమి?

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు కలవు.

ఏసుక్రీస్తు చరిత్రమును, తన్మతమునుబట్టి పాపకృత్యములు పశ్చాత్తాపముచే వాని దొలగించుకొను తీరులు, మఱియు క్రైస్త మత నిబంధములు మొదలగు విషయములు ఇందు వివరింపబడినవి. వ్యవహార వచనరచనతో నిందలి విషయము గురుశిష్య సంవాద రూపమునుగాఁ గలదు.

No. 1414. గోవ్యాఘ్రచరిత్ర.

GŌVYĀGHRACARITRA.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 5\frac{7}{8}$ inches. Pages, 15. Lines, 15 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 114 b. The other works herein are Garuḍācalavilāsamu. (Yakṣagānamu) 1a. Rāmacandraśatakamu 49a. Mannārukṛṣṇaśatakamu 65*a*. Gēyamulu 87*a*. Nṛsimhadaṇḍakamu 124*a*.

Complete.

The story of the cow and the tiger found in Bhārata is herein described in Telugu prose. The story runs thus: Once a cow caught by a tiger in a forest, promised to return and become its prey after giving milk for the last time to her calf. The tiger allowed the cow to go and the cow went home and returned as promised. The tiger took pity on the cow and asked her to go back and live happily with the calf. Thereupon, God Śiva, who was very much pleased with the truthfulness and the kindness respectively of the cow and the tiger, came down and took them both to Kailāsa. The name of the author is not known.

Beginning :

వ. చతుర్ముఖ బ్రహ్మ భూలోకములోను కల్పించిన జీవరాసులు బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులు వర్ణాశ్రమ ధర్మాలవారున్ను పశు పక్షి మృగాదులున్ను ఘుదిమైన వారికి యేమేమి యాహారాలు నిర్ణయంచేసినాడో ఆ యాహారంవల్లను బ్రతుకుచూ వున్నంతల్లోను కాశిగానది ఉత్తర భాగమందున గోకర్ణం అనే పుణ్యస్థలంకలదు:

End:

వ. . . . . యింతలో కామధేనువ సత్యానకు మెచ్చి కైలాసాన్నుంచి నందివాహనారూడుడై పార్వతీ పరమేశ్వరుడువచ్చి కామధేనువను మృగరాజును దివ్య విమానంమీద కూర్చుండబెట్టుకొని తన కైలాసానకు తర్లిపోయిరని నారదాది మహాయోగఋషులు వసిష్ఠాది పరమ మునులు చెప్పంగా సకల దేవతలు యక్షులు కిన్నెరులు భూలోకమందున నరులు సంతోషమందిరి గనుక యీ గోవ్యాఘ్ర చరిత్ర యవరువిని యవరు వ్రాశి స్మరణచేసిరా వారికి అందరికి స్వర్గ మోక్షాదులు గల్గి యిహపరాదులు గలిగి పుత్రపౌత్రాభివృద్ధి జెందుదురూ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

పులివాతఁబడిన గో వొకటి తన దూడకుఁ బాలిచ్చి తిరిగివచ్చి యాపులి కాహార మగుటకుఁ బ్రమాణముచేసి యా పులి నొప్పించి యట్టి సత్యమును గాపాడుకొని పరమపదమందినట్లు గల భారత నీతికథ కిది వాడుక తెనుఁగు నుడికారపు వచనరచన. కర్త పేరెఱుఁగరాదు.

ఇందీ యితర గ్రంథము లున్నవి:—1*a*, గరుడాచలవిలాసము (యక్షగానము), 49*a*, రామచంద్రశతకము. 65*a*, మన్నారుకృష్ణశతకము, 87 గేయములు, 124*a*, నృసింహదండకము.

No. 1415. గోవ్యాఘ్రచరిత్ర.

GŌVYĀGHRACARITRA.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6\frac{1}{8}$ inches. Pages, 9. Lines 22 on a page, Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 5 *b*. The other work herein is Bhārata Sāvitrī 1 *a*.

Complete.

Same work as the above.

Beginning :

వ. కామధేనువు సత్యంబు కరుణతో నడవగాను పార్వతీ పరమేశ్వరులు సంతోషపడిరి. ఇటువంటి కథదెలిశిన జనులు సత్యమెరిగి నడువవలయు. భుక్తిముక్తి భూలోకమునజాలదు. అది యాలాగంటెను గంగానదికి వుత్తర భాగమందు గోగణం అనె పట్టణంలో వుత్తరపు శ్రేణిలోను వక బ్రాహ్మణుడుకలడు. ఆ బ్రాహ్మణునికి లెఖ్కలేని ఆవులుకద్దు.

End :

రావోయి మృగేంద్రుడా నేను వచ్చేటందుకు నిండాతడవు ఆయెనని కోపంచేశి మనుసులో కొాదవవుంస్తిరో నాకు తెలియదు నేను తిరిగిపోతే నా కులంవారు నన్ను యెగతాళిజేస్తురు. వచ్చెమ రాక్షసితనం జేశిపోతివె యని దాని కడకు పోకవస్తిరి అని చెప్పుదురు. (?) కాబట్టి నన్ను జంపి యాంకలి దప్పిదీర్చుకొని బడలిక దీర్చుకొావయ్యా అని కపిలచెప్పగా మృగేంద్రుండు సంతోషపడి నిన్ను జంపితినా సత్యం తప్పి దోషానపోదును. అనగానే ఆ సమయమందు కైలాసాననుండి పార్వతి పరమేశ్వరులు వృషభవాహనం రొక్కుకుని యీశ్వరుడు వచ్చెను. . . . . . అప్పుడు గోవ్యాఘ్రములు ముక్తులైరి. ఈ పుణ్యకథ వ్రాశిన వారు చద్వినవారు బహుసంపదలు గలిగి పుత్రపౌత్ర ఆయురారోగ్య అయిశ్వర్యములుగలిగి సుఖం గలిగివుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్నగిదేకాని తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వ వర్ణితమేకాని భాషారీతిలోఁ గొంత భేదమున్నది.

గ్రంథాంతమందీ వ్రాంతగలదు.

" విరోధి సం॥ భాద్రపద బ॥ 4 బుధవారం పుదుచేరిలో యలయ్యగారి ప్రతిప్రకారం మాజేటి సర్వేశలింగం వ్రాసినది."

ఇందీ గ్రంథాంతరము గలదు. 1 *a* భారతసావిత్రి.

No. 1416. గోవ్యాఘ్రచరిత్రము.

GŌVYĀGHRACARITRAMU.

Substance, palm-leaf. Size, 8¾ × 1⅛ inches. Pages, 27. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1 (*a*). The other work herein is Rāmastutipadyamulu. 15 (*a*).

Complete.

Same work as the above, with some variations in the readings.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె. ఇందు గొన్ని పలుకుబళ్లు వేఱువిధమునఁగలవు.

గ్రంథాంతమందీ వ్రాంతగలదు.

"పార్థివనామ సం॥ పుష్య బ॥ సోమవారంవరకు వ్రాయడం అయినది. ఈ గోవ్యాఘ్రచరిత్ర మాజేటి సర్వేశలింగం దస్తూరీని ఖాసాకు వ్రాసుకొనెను."

ఇందీ గ్రంథాంతరము గలదు:—15*a* రామస్తుతి పద్యములు.

No. 1417. చిత్రకథావివరణము.

CITRAKATHĀVIVARAṆAMU.

Substance, paper. Size, 6⅛ × 4¾ inches. Pages, 263. Lines, 25 on a page. Character, Telugu, Condition fair. Appearance, old. Mode of writing, not good and not free mistakes.

Incomplete.

This contains two parts and seems to form a portion of the work described under No. 1401 ante.

Beginning:

శ్రీమద్ద్వారకా ద్వీపమునందు కామరూపుండనుండు నైడ వయస్యులు వినిపించుచుండెడు చిత్రకథావివరణము.

మంత్రి యిట్లనియె. వినుమో మహారాజా! ఒకపట్టణమునం దొక రాజును నతని మంత్రియును నన్యోన్య ప్రియులగుచు రాజ్యము సేయుచుండ నయ్యిరువురకును నేకదివసంబునను కళాచతుర బుద్ధిచతురులను కుమారయుగ్మముగలిగె.

Colophon:

ఇట్లు ద్వాదశ దిన వృత్తాంతము ముగిసె. ఇట్లు ప్రథమభాగము. ద్వితీయ భాగ ప్రారంభము.

End :

అవి విని యూవిటునితో కుటిల హృదయ మగనిషేరిగొనక సుఖ మెటుల గలుగు (ఇంట చెట్టుబెట్టుక గడ దొంగిలిన పండ్లు విలుచుటకిరవగు) నటులుండ నోడయని మడియుటకొడబడిన చెమగు మగనికొడుదుడుకు రానోడబడుదునె . . . . . వెడలనడువనెయటులగుటు నతని మడియించక యంత గుణపరులకు గల చతురతగలిగిన చో రమ్ము లేదేని యుడుగుమని బెడిదములగునుడుగుల నొడివె.

గ్రంథాంతమందీ వ్రాతగలదు:—ఇంతమట్టుకు మూల గ్రంథము దొరకినందున వ్రాయబడియె. యిక మూలము సంగ్రహించవలయు. నిజశ్రావణ బ॥ ౧౦ గురువారం ముగిసినది.

(వి-వి.)—

అసమగ్రము. రెండు భాగముల గ్రంథము. గొలుసు వ్రాత. సరిగా లేదు. చదువ రాకున్నది. శైథిల్యమధికముగా గలదు. గ్రంథపాతము లున్నవి.

ఇది 140 కామరూప కథలోని భాగముగా దోచుచున్నది. కథాస్వరూపము శైథిల్యాదులవలన సరిగా గుర్తింపగుటకు లేదు.

No. 1418. తోతీనామా—చిలుకకథలు.

TŌTĪNĀMĀ—CHILUKAKATHALU.

Substance, paper. Size, 12¾ × 8 inches. Pages, 212. Lines, 23 and 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol 1*a*. The other works herein are Sārangadharacaritra (Dvipada) 108*a*, Sāmbaśiva vilāsamu (Yakṣagānamu) 108*a*, Vēmana padyamulu 195*a*.

Similar to Śukasaptati otherwise known as Kīrabahattari described under No. 1460. But the style and the method of narrating the stories are all different. Many Persian names are found in this. There are on the whole fifty-two stories.

Beginning :

పూర్వమందు యిందుస్తానీ దేశములో వుజిని అనె పట్టమందు జయుడు అనె వర్తకుడు వఖ ధనవంతుడు వుండెను . . . . అతని కోరికె దేవుడు యీడేర్చి . . . . కుమారుణ్ణి యిచ్చినాడు. అతనికి మయమూన్ అనే పేరుబెట్టి . . . . చంద్రముఖి అనె చిన్న దాన్ని వివాహం చేసినంతల్లో . . . అన్యోన్యంగా వుండిరి. మయిమూన్ . . అక్కడ వక్క మనిష్యి సకల భాషలు

తెలిసిన రామచిలుకను అమ్మ తెచ్చినాడు గనుక . . . వెయ్యి వరహాలుయిచ్చి . చిలుకను యింటికి తెచ్చుకున్నాడు. మరునాడు మాటలు ఆడే గోరింకను . . . కూడా కొని చిలుక దగ్గిర జతగా వుంచినాడు. . . . పరదేశ ములో కీస్త్రీలను తీసుకుని పోవడం భావ్యముగాదు గనుక అతడు వాడ సఫరు వెళ్లేటందుకు అపేక్షితుడైవున్నాడు గనుక సమ్మతిచేసి యింటిలోవుంచి వెళ్లేటప్పుడు నీకు యేమయినా పనివస్తే ఈ రెండు పక్షులతోటి ఆలోచనచేసి యివి చెప్పినట్టువిని నడుచుకునేదిఅని చెప్పి వెళ్లినాడు. . . . అతని భార్య . . వక రాజకుమారుడు వీధిని వెళ్లుతూవుండగా అతడినిచూచి మోహించినది. అతడున్ను దీనినిచూచిమోహించి తగిన మనిష్యిని దీనివద్ది మంత్రాంగముకు పంపించినంతలో ముందర సమ్మతించక తరువాత సమ్మతించి పగలు రావడముకు యుక్తముకాదు రాత్రి వెళ్లి వస్తానని చెప్పిపంపించి అర్థరాత్రివేళకు తనసిగ్గువదలి గోరంక ఆడపక్షి గనుక తనమాట వెంబడిన నడుస్తున్నదని వెళ్లి తన అభిప్రాయం తెలియచేసినది.

End :

రామచిలుక కుజస్తాతో చెప్పి యిప్పుడే మంచి సమయం వెళ్లుమన్నంతలో సిద్ధమై గుమ్మంలోకి వచ్చినది. ఇంతలో పరదేశమువెళ్లిన వెనిమిటివస్తె చూచి సమ్మతి వున్నట్టులేనట్టు అతనికాళ్లమీద పడినది. తర్వాత పంజరం కాడికివచ్చి చిలుకను నడిచిన సంగతి చెప్పుమని అడిగితె ఆనూలాగ్రంగా గోరింకను చంపినది మొదలుకొని యాభై రెండు రాత్రిళ్లున్ను దీన్ని దర్వాజాదాటి పోకుండా కథలు చెప్పివుంచి మీరాకడకు యెదురుచూస్తు వుంటిని. . . నేను యిక్కడవుండలేను నాకు శెల్వ యిప్పించుమన్నంతలో ఆలాగే చిలుకను విడిచిపెట్టి కుజస్తాను తలకొట్టుతాను సన్యాసముపుచ్చుకొని తన శరీరంవున్న పరియంతం యీశ్వరధ్యానంచేస్తు తపస్సుచేస్తు వక దేవుడి గుడిలో కూర్చుండెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. ఈ ప్రతి విలేఖనము 1842 వ సం॥ జూలై 18 వ తేదినాటికి ముగిసినదట.

ఇది 'కీరబహత్తరి' యనుపేరగల శుకసప్తతి వచనము 1440 ను బోలిన గ్రంథమే. కథలు ఒక్క విధమువే అయినను రచనము భిన్నమయినది. ఇందు పారసీకపు భేళ్లు తరచుగాఁ గలవు. కథా విధానమున ఉపోద్ఘాతమున రచనా ధోరణిని, గూడ భేదములున్నవి. ఇందు 52 కథలున్నవి.

ఇందీ యితర గ్రంథములున్నవి :—

108a సారంగధర చరిత్ర (ద్విపద), 180a సాంబశివ విలాసము (యక్షగానము), 195a వేమన పద్యములు.

No. 1419. తోతీనామా—చిలుకకథలు.

TŌTĪNĀMĀ—CHILUKAKATHALU.

Substance, paper. Size, 12⅝ × 8 inches. Pages, 236. Lines, 19 to 21 on a page. Character, Telugu. Condition, fair but faded. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 121a. The other work herein is Bhānumadvijayamu or Velagapūḍikāvyamu 1*a*.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వ వర్ణితమునకు మాతృక కాంబోలును.

ఇందీ యితర గ్రంథము గలదు 1a భానుమద్విజయము అనగా వెలగపూడి కావ్యము.

No. 1420. దిలారాంకథ.

DILĀRĀMKATHA.

Substance, paper. Size 12½ × 8 inches. Pages, 96. Lines, 25 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 41a. The other works herein are Śukasaptati 1*a*, Kucēlōkhyanamu 97*a*, Sārangadhara caritra (Dvipada) 144*a*, Gurubodha 225*a*, Vēdantavārtikamu 261*a*.

Complete.

The story mainly relates to the marriage of the prince of Amarāvati and Dilārām, the daughter of the king of Delhi. The wanderings of the prince along with the minister's son who, by his extraordinary skill, saves the prince on several occasions, are also described.

Beginning :

అమరావతీపట్నం అనేది వకటికద్దు. ఆ పట్నానికి బయట వక పూరుకద్దు. ఆ పూరిలో దానబాలశెట్టి వొకడు కలడు. వాడు ఈ అమరావతీ రాజుదగ్గిర సెలవు పుచ్చుకొని వర్తకానికి పొర్యేదిన్నిపోయి తిరిగివచ్చేటప్పుడు ఈ రాజుకు కావలసిన బహుమతులు తీసుకొని పంపించెను. రాజున్ను మంత్రి మొదలయిన వారున్నూ ఛదురు తీరి కూర్చుండి ఈ ధనబాలసెట్టి అనే వర్తకుడు బహుమతులు నదరు తీసుకుని వచ్చి పెట్టెను. ఆ రాజుచూచి ధనబాలసెట్టి అనే వర్తకుడు లోకములో వున్న వస్తువులు

తెస్తున్నాడు కాని విచిత్రమైన వస్తువులు ఒకటిన్ని తేలేదు. అయినాను ఈతూరి మరవకుండా మేము అయిదువేల వరహాలు యిస్తున్నాము. ఆ వరహాలు పుచ్చుకొని పోయి సేలిమిఅయి అపరూపమయిన వస్తువులు తీసుకురమ్మని అంపించినాడు. అలాగే కాని అని సెలవుపుచ్చుకొనిపోయి తనయొక్క వూరికిచేరి తనయొక్క సరకులు యావత్తు మఱికొన్ని దినములకు ఖర్చుచేసుకుని మళ్లీ వ్యాపారానకుపోయి సమస్తమైన దేశాలు తిరిగి సమస్త దినుసులు తీసుకొని డిల్లి పట్నానకువచ్చి ఆ పట్నంలో తనకు కావలసిన వస్తువులు యావత్తు పుచ్చుకుని అక్కడికి తనయొక్క యావత్తు సరకులు జాపితా ప్రకారం చూచుకొనంగా అంతాసరిపోయి ఆ రాజు యిచ్చిన అయిదువేల వరహాలు మాత్రం జాపితాలో బాకీవుండినది.

End :

అటుతరువాత మంత్రికుమారుడు ధొరతో నామనవి ఆలకించండి అని మనవి చేసు కున్నాడు. ఏమి అని అడిగితే తాము యిక్కడినుంచి బయలుదేరినది మొదలుకొని తిరిగివచ్చి చేరిన పరియంతం నడచిన కథ తాను ప్రయాసపడినదిన్నీ దిలారాం ప్రయాసపడినదిన్నీ అక్కడక్కడ నడచిన కార్యాలున్ను యావత్తు చెప్పుకొనిరాగా యిది అంతావిని రాజూ మంత్రీ రాజుభార్యా యావత్తులేచి మాతల్లి మాకు పుత్రభిక్షం ఇచ్చినావు. నీవు రాగా తిరిగీ మాకొమారుని నీయొక్క పతివ్రతా ధర్మంనుంచి తెచ్చి మాకు చూపినావు అని మూడు ప్రదక్షిణ నమస్కారాలు చేసినారు. అయితే నేను పతివ్రతరాలను అని నాకు పెద్దలైనవారు నమస్కారంచేసే ఆచారం కద్దాఅని వకటికి సూఱుగా ప్రదక్షిణ నమస్కారములుచేసి నాయొక్క అపరాధం మన్నించవలెను స్వామీ అని అడుగుకొని అలాగు పట్టాలు వీండ్లకుకట్టి ముసల్లు అయిన రాజామంత్రీ నెమ్మదిగా వుండినారు. ఈవల సమాచారం డిల్లి పాచ్చాలువిని మహాసంతోషపడి అల్లుని కూతురిని పిలువనంపింఛీ మహా ఆనందముతో తనకున్నూ కుమాళ్లులేరు, గనుక తన పట్టం వీసికికట్టి డిల్లి మొదలుకొని రామేశ్వరంమట్టుకు ఏకరాజ్యం చేసుకొని వుండినారు. ఉండున వుండిన దుష్టరాజులను సంహరించి సుఖంగా రాజ్యపాలనం చేసుకొనివుండినారు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

దిలారాం అని పేరుగల డిల్లి పాచ్చా కూతును అమరావతీ పట్టణపు రాజు కొడుకు పెండ్లాడుట ప్రధాన కథా శరీరముగానున్న ఈ విచిత్ర కథాకోశమున, రాజకుమార మంత్రికుమారుల దేశాటనము. మంత్రికుమారుడు తన యత్యద్భుత ప్రజ్ఞా ప్రయోగములచే పలుదశవలు రాజకుమారుని రక్షించుట, అతని నేర్పుచేతనే తుదికి సర్వక్షేమములు కలుగుట చమత్కారజనకముగాఁ గాననగును.

No. 1421. దిలారాంకథ.

DILĀRĀMKATHA.

Substance, palm-leaf. Size, 13 × 1⅛ inches. Pages, 206. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but contains a few mistakes.

Complete.

Same work as the above.

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె. ఇది పూర్వవర్ణిత ప్రతికి మాతృకగా వచ్చును.

No. 1422. పంచతంత్రకథ.

PAÑCATANTRAKATHA.

Substance, palm-leaf. Size. 16½ × 1⅝ inches. Pages, 111. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Incomplete.

Contains tories from Sanskrit and Telugu Pañcatantra, and rare stanzas taken from Bhartṛhari and other sources and is written in colloquial Telugu. The name of the author is not known.

Beginning :

పాటలిపురమనె పట్నం గద్దు. ఆ పట్టణమున సుదర్శనుండు అనె రాజు గలండు, ఆ మహారాజు ధర్మరాజు అనిపించుకొనును. ధర్మదాన గుణములచేతను, రాజ్యం సేయుచువుండెను, ఆ రాజు గుణములు యెటువంటివి.

శ్లోకం. "ప్రభుర్వివేకీ ప్రమదానుశీలా, విద్వాన్విరాగీ గుణవాన్ ప్రదాతా
తురంగమశ్శస్త్రనిపాతధీరో, పంచైవ రత్నాని భవంతి లోకే."

టీక. వివేకముగల రాజున్ను పతివ్రతయైన స్త్రీయిన్ని రాగద్వేషములులేని విద్వాంసుడున్ను రణమందు ధైర్యం గల్గిన అశ్వమున్ను దానశీలుడైన ధనవంతుడున్ను యివి అయిదున్ను పంచరత్నములు అనిపించుకొనును.

End :

ఆమన్నాడు ధర్మాసనంవారున్ను ప్రతివాదులున్ను వచ్చి ఆవృక్షాన్ని అడగగాను నిశ్చయం సుబుద్ధి యెత్తినాడని చెప్పగాను యిది అత్యాశ్చర్యము వృక్షము మాట్లాడునా యిది యేమి అని మానితొర్రలో సోధించగాను ఆ దుష్టబుద్ధి తండ్రి అందులోనుంచి బయలుదేరివచ్చెను. గనుకను చూచి దుష్టబుద్ధికి తగిన శిక్షచేసి సుబుద్ధికి ఆ ద్రవ్యము అంతా యిప్పించిపోయిరి. గనుక ఆ సుబుద్ధి సుఖాన వుండెను వారిసంఖ్య అయి

తేను పింగళాక్షునికిన్ని సంజీవకునికిన్ని సేయవచ్చును, హర్షమై వుందురు అని కరటకుడు దమనకుడు యిద్దరున్ను చూసుకునివుండగాను సింహము సంజీవకుణ్ణి చంపెగనకను జంబుకాలు యిద్దరున్ను సింహముతోకూడి యప్పటివలెనె ప్రధానితనంచేస్తూ సుఖాన వుండిరి.

Colophon :

ఇట్లని విష్ణుశర్మ రాజకొమాళ్లకు చెప్పిన మిత్రభేదంకథ సంపూర్ణము.

(వి-వి.)—

అసమగ్రము. మిత్రభేదతంత్రము మాత్రము గలదు. వ్రాంత చక్కనిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సంస్కృతాంధ్ర పంచతంత్ర గ్రంథములు, సంస్కృత చాటు శ్లోకములు, భర్తృహరిసుభాషితములు మొదలగువానినుండి యుద్ధరింపఁబడిన కథలు శ్లోకములు గలిగి యిది యొక క్రొత్తతీరుననున్న వాడుక తెలుగు వచనరచన. కథాప్రణాళి శ్లోకోదాహరణములు అక్కడక్కడ సందర్భశుద్ధిలేకున్నవి. గ్రంథకర్త పేరెరుఁగరాదు.

గ్రంథాంతమందు మాదేటి సర్వేశలింగము "కాళయుక్తినామసంవత్సర మార్గశిర శుద్ధ పంచమీ బుధవారము" నాటికి తనకొరకయి వ్రాసికొన్నట్టు కలదు.

No. 1423. పంచతంత్ర.

PAÑCATANTRA.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 252. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

The stories in Sanskrit Hitōpadēśa, and Pañchatantra are written herein with some modifications in colloquial Telugu. The name of the author is not known. This is different from the work described under the previous number.

Beginning :

పాటలపురమందు సుదర్శనరాజు గలడు. అతనికి అమరశక్తి అనే ప్రధాని గలడు. వీరితోగూడి సుఖాన రాజ్యంసేయుచుండంగాను ఆ రాజుకు వుగ్రశక్తి, చక్రశక్తి, మృగశక్తి అని మూగురు కొమాళ్లు గలిగిరి. తల్లిదండ్రులమాట వినక సకల జనులకున్నూ వుపద్రవంచేస్తూవుండిరి. వారి నడతలు జూదము సురాపానము కొండెలతో స్నేహమున్ను స్త్రీగోష్ఠి వేటలాడేది పరదారగమనము, దొంగిలించేది, ఈ సప్తవ్యసనాలతో ఆ కొమాళ్లు దుష్టులై వుందురు. యవ్వనంధనం అవివేకం సంపద, ఈ నాలు

గున్ను దుర్జనులకు అనర్థకాలు గనుక ఈ నాలుగు గుణాలున్ను ఆ రాచకొమాళ్లకు గలవు.

End :

అని బ్రాహ్మణునికి పెండ్లాము చెప్పగా విని అజ్ఞానకృతంవల్ల ముంగిని చంపిన దోషం పొయ్యేటట్టుగా విప్రుడున్ను పెండ్లామున్ను సేతుయాత్రపోయిరి. అనేక పుణ్యనదులు, పుణ్యస్థలాలు సంచారంచేసి పూరికివచ్చి సుఖాన నుండిరి అని విష్ణుశర్మ రాజకొమాళ్లకు చెప్పిన అసంప్రేక్షణమనే తంత్రముతోకూడాను పంచతంత్రిక యను కథ సంపూర్ణంబుగాచెప్పి బహునీతిపరులగాను అనుగ్రహించి రాజువద్దికి తోడుకొనివచ్చి విడువగా అప్పుడు రాజకొమాళ్ల విద్యలు బుద్ధులుచూచి బహుసంతోషంగా విష్ణుశర్మకు బహుసంతోషం అయ్యేటట్టు సకల బహుమానాలు యిచ్చి సుదర్శనరాజున్ను కొమాళ్లున్ను సుఖాన రాజ్యంచేయుచుండిరి.

Colophon :

అసంప్రేక్ష్యకారిత్వకథ సంపూర్ణము.

గ్రంథాంతమందీవ్రాంతగలదు.

" మిత్రభేదం సుహృల్లాభం సంధి విగ్రహము, అసంప్రేక్ష్యకారిత్వము ఈ అయిదున్ను పులిచేరిలో మాజేటి సర్వేశలింగం వ్రాసుకొనెను."

(వి. వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సంస్కృత హితోపదేశ పంచతంత్ర కథల ననుసరించి కొంతమార్పుతో జేయబడిన యీ వాడుక తెలుగు వచనరచనకుఁ గర్త యెవరో తెలియదు, పూర్వవర్ణిత 10-25-5 గ్రంథరచనకు దీనికి సంబంధములేదు. అందలి కథలు వేరు. అది కొంత విపులమయినది.

No. 1424. బత్తీసుపుత్రికథలు.

BATTĪSUPUTRIKATHALU.

Substance, palm-leaf. Size, $9\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 219. Lines, 8 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This work contains stories narrated to King Bhōja by the 32 images that adorned the throne of Vikramāditya, with a view to preventing Bhōja from sitting on the throne, when he wanted to do so long after Vikramā. The name of the author is not known.

Beginning :

శ్రీ కైలాసపర్వతమందు పార్వతీ పరమేశ్వరులు సుఖాసీనులై విహరింపుచున్న వేళ పార్వతీదేవి, పరమేశ్వరుణ్ణిచూచి ఏకరహస్యమైనదిన్ని శృంగారరసభరితమైనదిన్ని కథ ఆనతియ్యవలెనని అడిగినంతలో పరమేశ్వరుడు పార్వతీదేవినిచూచి చాలా ఆదరించి భారత భాగవత రామాయణేతిహాస సంగీత సాహిత్యాది సకలధర్మకథలున్నూ మునుపే తెలిసితిని. ఇఖను కలియుగమందు భూలోకమందు జంబూద్వీపమందు చప్పన్న దేశాలూ యేలి సకలప్రజ్ఞావిశేషములూ ప్రవర్తిల్లినటువంటి విక్రమార్కుడు యెక్కినసింహాసన మందువున్న కనక ప్రతిమలు ముప్పైరెండున్నూ చెప్పిన కథలు గలవు. అవి వివరించి చెప్పేము వినుమని కాత్యాయనీదేవితో ఈశ్వరుడనంగా విస్మయమంది ఆ కథలు ఆనతియ్యవలెనని పార్వతీదేవి అనంగా ఈశ్వరుడు విస్తరించి చెప్పినవిధం.

ఉజ్జయినీ మహాంకాళిపట్నమనే పేరుగలది వొఖ పట్నం గలదు. ఆ పట్నం మొదలయిన రాజ్యమంతా భోజరాజనే పేరుగల రాజు రాజ్యపాలన చేస్తూవున్న దినములలో వుజ్జయినీ మహాంకాళి పట్నములో వేదవిదుండైన బ్రాహ్మణోత్తమునికి సంతానము లేకవుండి నన్నుగూర్చి అత్యంతనిష్ఠతో తపస్సుచేసినందున ఆ బ్రాహ్మణుడిని యమ్హాంతఃకరణవృత్తికి నాకు చాల అనుగ్రహంవచ్చి శీఘ్రకాలమందుననే సౌందర్యవంతుడైన కొమారుడు కలిగేటట్టుగా వరము యిస్తిని.

End :

శాలివాహనుడు రాజ్యంచేస్తూవుండగా ఆ సింహాసనం యెక్కేవారు యెవరూ లేనందున భూనిక్షేపంచేసినంతలో కొన్నిదినములకు అదివున్న స్థలం భోజరాజుకు అగపడినంతలో ఆ భూమి తవ్వించి ఆసింహాసనం అనేక భూతతృప్తితో యెగసివచ్చిన తర్వాత ఆ సింహాసనం తన మందిరంబున భోజరాజు ప్రవేశపెట్టుకుని మంచిముహూర్తాన సింహాసనం యెక్కవచ్చినపుడు ముప్పైయిద్దరున్ను ముప్పైరెండు కథలు చెప్పితే నాటికి శాపవిమోచనం అని పార్వతీదేవి చెప్పంగా ఇన్నాళ్లువుంటిమీ నీ ధర్మాన శాపవిమోచనం ఆయను మేము పార్వతీదేవి సముఖానకుపోయి ఎప్పటినలెనే సేవ చేస్తూ వుండేము నీవు ఆ చంద్రార్కంగా రాజ్యం యేలుమని భోజరాజుచేత సెల్వు పుచ్చుకొనిపోయిన్న తర్వాతను ఆ సింహాసనం ఖేచరానకు ఎగసి దేవేంద్రలోకానకు పోయెను.

గ్రంథాంతమందీ వ్రాంత గలదు :—

" శాలివాహన శకగతాబ్దాః 1729 ప్రభవాదిగతాబ్దాః 62 అగు నేటి విభవ నామ సంవత్సరం ఆశ్వీజ బ ·55 మంగళవారం మధ్యాహ్నం వరకు వ్రాడేవు వెంకయ్యగారి ప్రతినున్న క్రమానను అమిరపు రామ రాజు కొమారుడు పెద వీరరాజు, పెద వీరరాజు కొమారుడు వియ్యమ్మ వియ్యమ్మ కొమారుడు గంగ రాజు, గంగ రాజు కొమారుడు సుందరశివుడు బత్తీసు పుత్రిక ముప్పైరెండు కథలున్ను తమ ప్రతినున్న క్రమానను మాడేటి సర్వేశలింగంకువ్రాసి శ్రీ శివార్పణంగా యిచ్చెను."

మఱియు గ్రంథము ముగిసినతర్వాత నొక పత్రముమీఁద యానాం నగరంవార్లు ఆయనూరి గ్రామదేవత అయిన పోలేరమ్మకు తీర్థోత్సవార్థమయి వ్రాసియిచ్చిన ధర్మశాసన పట్టాకలదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములులేవు.

విక్రమార్క మహారాజెక్కిన సింహాసనమును భోజమహారాజధిరోహింపఁబోఁగా, ఆ సింహాసనముననున్న బొమ్మలు ముప్పదిరెండు, ముప్పదిరెండు మాటలు భోజుని నిషేధించి చెప్పిన చమత్కార కథలిందుఁగలవు. 'ద్వాత్రింశత్సాలభంజికా కథ' లను పేర సంస్కృతమునఁగల గ్రంథము ననుసరించి తెలుఁగున నిది వ్రాయఁబడినది. దీని రచయితపేరెఱుఁగరాదు.

No. 1425. బేతాళపంచవింశతి.

BÈTĀḶAPAÑCAVIṂŚATI.

Substance, palm-leaf. Size, $13\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 58. Lines, 7 on a page. Character, Telugu. Condition injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above with some difference in the stories.

Beginning :

విక్రమార్కుఁడు ధర్మంతోటట్టుకూడాను భూమి పరిపాలనం చేసేటప్పుడు వకానొకనాడు శాంతశీలుడై యుండేటివేళ వక యోగీశ్వరుడు విక్రమార్కునకు నిత్యం వక దానిమ్మపండు తెచ్చియిస్తూఉండెను. ఆ పండు తన చారు చేతికి ఇచ్చి వదిలంశాయుమని తానూ యథేచ్ఛంగావుండెను. అంతట వకనాడు ఆలాగున భద్రంచేసి ఉన్న పండులో వక పండు తెమ్మని చాత తీసుకుని తినేటందుకు పగులగొట్టగా అందులో మంచి దివ్యరత్నాలు ఉండెను.

End :

పెద్ద అడుగులది కొమార్తె చిన్న అడుగులది తల్లి తల్లిని కుమారుడు, కుమార్తెను తండ్రి, ఈ ప్రకారం కూడివుండగా వారికిద్దరికి సంతానం కలిగి సుఖానవుండిరి గనక ఆ శిశువులు ఒకరికొకరు యేమి గావలెను అని బేతాళుడడుగగా విక్రమార్కుఁడు ఈ వావులు ఉగ్గడించి చెప్పేటందుకు నాచేతగాదు, నీచేతగాదు నిన్ను బుట్టించిన బ్రహ్మచేతనుగాదని విక్రమార్కుఁడు మందలించిగా అవునని మెచ్చి బేతాళుడు· విక్రమార్కుని వశమాయెను

End :

అంతట బేతాళుని తెచ్చి మునీశ్వరునకు బేతాళుడు అప్పగించెను. ఈ కథలు చదివిన పురుషులు ఆయురారోగ్య ఐశ్వర్యవంతులయియుందురు.

కాళయుక్తి సం॥ భద్రపద శు 8.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య మించుకకలదు. గ్రంథ పాతములు లేవు.

పూర్వవర్ణిత గ్రంథమే కాని కథలలో భేదము గలదు.

No. 1426. బేతాళపంచవింశతి.

BĒTĀḶAPAÑCAVIMŚATI.

Substance, palm-leaf. Size, $10\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 71. Lines, 5 on a page. Character, Telugu. Condition, not injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same as the above, but the stories as narrated herein are comparatively brief.

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

ఇందు కథారచనము సంగ్రహముగానున్నది.

No. 1427. బేతాళపంచవింశతి కథలు.

BĒTĀḶAPAÑCAVIMŚATI KATHALU.

Substance, paper. Size, $9 \times 7\frac{1}{4}$ inches. Page, 54. Lines 25, on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

No. 1428. బేతాళ పంచవింశతి.

BĒTĀḶAPAÑCAVIMŚATI.

Substance, palm-leaf Size, $14\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 34. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Contains only the first five stories.

The stories of the Kathāsaritsāgara are written here in colloquial Telugu. The name of the author is not known.

Beginning :

పార్వతి పరమేశ్వరుడున్ను, కైలాసమందును సింగుటుయ్యాలమీదను వూంగుతువుండగాను, పార్వతి అనెను. ఎవ్వరు యెక్కడవినని కథలు నాకు చెప్పుమనెను. ఈశ్వరుడు మాభాగని నీవు వినుమనెను. అని కథలు చెప్పుచూవుండెను. కైలాసమందు శివునికి పువ్వులతోట చేశేవాడు పుష్పదంతుడన్నవాడు యీశ్వరునికి పువ్వులు పట్టుకువచ్చి ఈశ్వరునికియిచ్చి ఆసమీపాన వుండి కథలు వినవలసి వాండు బంగారాన బల్లిఅయి గోడను అంటిపట్టుక వుండి కథలన్ని వినెను. విని తన యింటికివచ్చి శివుడు యేలాగు చెప్పినాడో అలాగే తన భార్యకు ఆ కథలన్ని చెప్పెను. అది ఆ కథలన్ని విని మర్నాడు పార్వతికి పారిజాత పుష్పాలు యిచ్చి పొడగని ఆ తర్వాత దాన్ని కూర్చుండుమని పార్వతి శలవుయిస్తే ఆ సైరంధ్రి కూర్చుండెను. అమ్మా కథ చెప్పుతాను వినుమని పార్వతీదేవితో ఆ సైరంధ్రి అనెను. పార్వతి మాభాగు చెప్పుమనెను. సైరంధ్రి తన మొగుడు చెప్పినట్టి కథలన్నీ చెప్పెను. పార్వతి మహాశ్చర్యపడి చూడు మా యీశ్వరుడు యెంత కపటంచేసి చెప్పెను. అందరూ విన్న కథలు యెవ్వరూ యెరగరని నాకు చెప్పెను. ఈశ్వరుని మాయ తెలియనాయెనని పార్వతి అనెను. ఆ మాట ఈశ్వరుడు దివ్యజ్ఞానమందు చూచి పుష్పదంతుని పిలిపించి అవురా వోరి దురాత్మ! నీవు కపటవేషంచేత మేము చెప్పుకున్న కథలన్నీ విని మా యిద్దరిసందున కలహం పెట్టితివి. కనుక బేతాళుండన్న భూతమైవుండుమని శాపంబెట్టెను. అందుకు వాడు భయపడి గడగడవణికి సాష్టాంగ నమస్కారంచేసి నాకు శాపవిమోచనం యెన్నటికి అయ్యీని అని అడిగెను. అడిగితే నీభార్య నిన్ను యెప్పుడు చూస్తుందో ఆనాటికి శాప విమోచనం అని అనెను. వాడు యింటికివచ్చి తన భార్యతోను ఈశ్వరుడు శాపంపెట్టింది చెప్ప అదృశ్యమై పోయి నర్మదా తీరాన వక మర్రి వృక్షంవుండగాను అందున కాళ్లు రెండు కలయగట్టుకొని, తల్ల క్రిందుగా వేలబడివుండెను. వుజయిణి మహంకాళిపట్నంనుండి యిద్దరు సన్యాసులు వస్తువుండగాను అందులో వక సన్యాసికి దాహమైతే చెర్వుదాపికి వెళ్లి నీళ్లుదాగి జీవం విడిచెను. రెండో సన్యాసిఅనెను. నాకయిన స్నేహితుడు పోగాను ఇఖ నేను అతనితో చచ్చేనని తాను ఆ కొలనికి చావబోయెను. ఇతను వుండి అనెను. నీవు చావనేల మంత్రోపదేశం చేస్తా రమ్మని వుపదేశంచేనెను.

End :

శయ్యా ప్రియుడికి పిలిచి తాను పరుండే పానుపుమీదను పడుకుండ బెట్టెను. వాడు పడుకుంటే లేచి మొర్రపెట్టుతూ రాజువద్దికివచ్చెను. రాజు యేమి అని అడిగెను. రాజుకు తన వీపు చూపెను. వీపున రక్తం పొంగుతూ వున్నతట్టు చూచెను. ఇది యేమని అడిగితే పరుపుక్రింద తలవెండ్రుక వున్నదనెను. రాజు మెచ్చెను. మెచ్చి ముగ్గురికి వలయా వస్తువులు యిచ్చెను. వాళ్లు ఆ వస్తువులు పుచ్చుకొని ఆ పట్నం

లోనే సుఖంగా వుండిరి. అక్కడ వారి తల్లిదండ్రి దీక్షాసమేతులై వుపవాసాలు చేస్తున్న వారు జీవాలు విడిచిరి. విడిచి వారు స్వర్గస్థులయిరి. బేతాళుడు విక్రమార్కునకు అడిగెను. ఈ ముగ్గురిలో యెవ్వరు సుకుమారులు. తలిదండ్రి చచ్చిన పాపం ఆ ముగ్గురిలో యెవ్వరిది, లావు యెరిగి సత్యాన్ని చెప్పకపోతివా తలవ్రేలి చత్తువనెను. అందుకు విక్రమార్కుడనెను. స్త్రీసంభోగమున్ను భోజన సౌకర్యం బుద్ధిబలవంతం చాత యెరిగి యేడుపొరల క్రిందవున్న తలవెండ్రుక వీడి వీపున వొత్తింది గనుక అందు నుంచి ఈ ముగ్గురిలో వీడు సుకుమారుడు ఈ సుకుమారుడు తాబేళ్లను యేలాగున మోశిని. వీడికంటె వారి యిద్దరిది పాపంలావు అని అనెను. పునః ప్రవేశం బేతాళు.

గ్రంథాంతమందీవ్రాంతగలదు.

శ్రీముఖ నామ సం॥ మాఘ శ 2 శుక్రవారంవరకు . . . కాను వెంకట్రాయులు వ్రాసిన బేతాళ పంచకం"—

(వి-వి.)—

అసమగ్రము. తొలి కథ లయిదు మాత్రమే కలవు. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యాను గ్రంథపాతములు లేవు.

కథాసరిత్సాగరమునం గల బేతాళ పంచవింశతి కథలకిది వాడుక తెనుంగు వచన రచన. కర్త పేరెఱుంగరాదు.

No. 1429. బేతాళ పంచవింశతి.

BĒTĀḶAPAÑCAVIMŚATI.

Substance, paper. Size, 11 × 8¾ inches. Pages, 88. Lines, 16 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. The portion from the middle of the 4th story to a portion in the 14th story is wanting.

The arrangement of stories in this work is similar to that found in the Kathāsaritsāgara.

Beginning :

పూర్వమందు వుజ్జయిని అనే నగరమందు, విక్రమార్కుడనే రాజు బహు కీర్తిమంతుడు, పరాక్రమశాలి ముప్పైరెండు గుణాలతో యుక్తుడు పవిత్రుడు సకల కళాప్రవీణుడుగా రాజ్యభారం చేస్తుండగా పాంచాల దేశాధిపతి అయిన శూరసేనుడు అనే రాజు ముప్పైరెండు గుణాలతో యుక్తమయిన పురుషుడు. అతనికి అష్టమసిద్ధి నవమసిద్ధి భూతగణాలయొక్క రాజైన బేతాళుడు ప్రసన్నమయ్యేకొరకయి కొన్నిదినములు తపస్సుచేసి అటుపిమ్మట నానావిధాలగా ఆరాధన మొదలయిన పూజలతో

అమ్మవారిని ప్రసన్నము చేసుకోగా అమ్మవారు వీనియందు అనుగ్రహించి నీయొక్క కోరికలు యేమిఉన్నవో అని అడిగినందున అందుకు శూరసేనరాజు తనయొక్క అభీష్టం అమ్మవారికి మనవిచేయగా అమ్మవారు సెలవు యిచ్చెను గదా నీయొక్క కార్యం విక్రమార్క రాజువల్ల అయ్యేది అని చెప్పగా శూరసేన రాజు అమ్మవారి వుత్తరువు ప్రకారంగా దిగంబర సన్న్యాసి వేషంవేసుకుని అమృతఫలాలు అయిదుచేతతీసుకుని విక్రమార్క రాజు సదరు చేసి సింహాసనారూఢుడయివుండగా, సన్న్యాసి రాజు దర్శనానికిరాంగా రాజు దిగంబర సన్న్యాసినిజూచి సింహాసనాన్ని దిగ్గనదిగి సన్న్యాసి పాదప్రక్షాళనంబు చేసి సన్మానంగా సింహాసనంపయిన కూర్చుండబెట్టి సాష్టాంగ నమస్కారము చేసి యెదురుగా అంజలిబద్ధుడయి నిలుచుండెను.

End :

అమ్మవారితోకూడా బేతాళుని అవాహనచేసి దిగంబరుడు విక్రమరాజుకు చెప్పెను గదా. విక్రమరాజా నీవు యిదివరకు కష్టపడ్డావుగాని యిప్పుడు నీవు స్నానంచేసి శీఘ్రంగా హోమకుండానికి ప్రదక్షిణం తత్కాలమందేచేస్తే అమ్మవారు ప్రత్యక్షురాలు అవుతున్నది అనగానే విక్రమరాజు చెప్పబడెనుగదా నాకు ప్రదక్షిణంచేసేదానికి తెలియదు. నీవు చేసి చూపిస్తే నేనున్ను చేస్తాను అనగానే దిగంబరుడు ప్రదక్షిణం చేసేటప్పుడు వెనుకనే విక్రమరాజున్ను ప్రదక్షిణంచేసెను. మళ్లా దిగంబరుడు విక్రమరాజును నమస్కారం చేయుమనగానే విక్రమరాజు నాకు నమస్కారం చేసేటందుకు తెలియదు మీరు నమస్కారంచేసి చూపేది అనగానే దిగంబరుడు సహజంగా యీ వంతున నమస్కారం శాయవలెను అని దిగంబరుడు నమస్కారం చేసేటప్పుడు బహు త్వరతో విక్రమరాజు జన్మఖడ్గం అనే ఖడ్గంచేత తీసుకుని దిగంబరుని శిరస్సు చేదించెను. తత్క్షణం దిగంబరుని శిరస్సు హోమగుండంలో పడెను. వెంబడిగానే దిగంబరుని శరీరమున్ను గుండంలో వేసెను. అప్పుడు ముప్పదిరెండు గుణాల పురుషుని బలి అమ్మవారికి ముట్టెను. అక్కడ ఆవాహనచేసివున్న సమస్త దేవతలు అష్టమసిద్ధి నవమసిద్ధి బేతాళుడున్ను మొదలయినవారు విక్రమరాజుకు ప్రత్యక్షం అయినారు. తర్వాత విక్రమరాజు తనయొక్క నగరానికి ప్రవేశించి బహు సంతోషంతో రాజ్యభారం చేస్తూవుండెను.

బేతాళ పంచవింశతి కథా సమాప్తం అయింది.

(వి-వి.)—

అసమగ్రము. నాల్గవ కథలో కొంత భాగమువనుండి పదునాల్గవ కథలో కొంత భాగముదాంక పెద్ద గ్రంథపాతము గలదు. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు.

కథాసరిత్సాగర కథావిధానముతో గొంత పోలికగలది. యిందలి కథావిధానము వాడుక తెలుంగునందున్నది. రచయితపేరెఱుంగరాదు.

No, 1430. బేతాళపంచవింశతి.

BÉTÁḶAPAṄCAVIMŚATI.

Substance, paper. Size, 9⅛ × 7¼ inches. Pages, 54. Lines, 26 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and not free from mistakes.

Incomplete.

This work in several respects bears very close resemblance to the work described under No. 1429, The stories in this manuscript were collected by Wilson in the Telugu country.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాత ములు గలవు.

పూర్వవర్ణితమే కాని ఇది చాలవఱకు నెం 1429 రును బోలును.

No, 1431, బేతాళపంచవింశతి.

BÉTÀḶAPAṄCAVIMŚATI.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 46. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode o fwriting, not good and not free from mistakes.

Breaks off in the 5th story.

Same work as the above.

(వి-వి.)—

తొలినుండి అయిదవ కథలో కొంతదాఁకఁ గలదు.

అసమగ్రము. వ్రాంత తిన్ననిదిగాదు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుఁగాఁ గలవు.

పూర్వము వోలె.

No. 1432. భవానీమనోహర వచనములు.

BHAVÀNĪMANŌHARAVACANAMULU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1⅜ inches. Pages, 98. Lines, 6 and 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Breaks off in the middle of the 65th passage, fol. 22 is left blank and foll. 31 and 38 are wanting.

This forms only a part of the work written in praise of God Śiva, probably in 100 passages each ending with భవానీమనోహరా. The name of the author is not found in this work.

Beginning :

శ్రీకంఠా, నీవు సమస్తలోకోపకారార్థంబు సంపాదించిన సాధనంబులు నాకు దొరకుటంజేసి నిర్భయస్వాంతుండనైతి. నెట్లుంటివేని—బ్రహ్మహత్యా సురాపాన గురుతల్పగమన సువర్ణస్తేయతత్సంగతులను మహాపాతకంబు లైదింటినిం గెల్వ నైదక్షరంబుల మంత్రంబొకటి నానాలుకం గీలుకొనియె పరేతరాట్కింకర పిశాచంబులు నన్నుఁ జేరకుండ ఫాలాగ్రంబున భసితత్రిపుండ్రాంకంబు వహించితి. అనేక క్షుద్రపాపంబు లందఱిమి సర్వోపద్రవశాంతి యొనర్చు రుద్రాక్షనామేనంబూనితి. శాశ్వతానందంబై యఖిల భద్రగుణగణాలంకారంబై మహాతారకంబై యొప్పు నోంకారంబు నాహృదయంబునఁ గుదురయ్యె. ఇంక నిత్యంబు శివాయ శంకరాయశర్వాయ మహేశ్వరాయ రుద్రాయ మహాదేవాయయనుచు నా సేయు నమస్కృతులు నీమీఁద నప్పైయుండకుండఁ గటాక్షించి మోక్షం బొసంగి రక్షింపవే భవానీ మనోహరా॥ ట ॥

End :

ఆర్తత్రాణ పరాయణా, అపరాధశతంబులుచేసిన దుశ్శీలునకైన మిమ్ముస్మరింపు మహాపాతకక్షయంబగు, ఎట్లంటివేని—తొల్లి పశ్చిమ గోకర్ణంబను పట్టణప్రాంతంబున నొక విప్రవనిత నిండు యౌవనియై మగనితోఁ గ్రీడింపుచుఁ బుత్రవతియై కొన్ని వత్సరంబులు గమింపఁగాలవశంబున నిజేశుండు లోకాంతరగతుండైన దుఃఖించి వితంతువయ్యెను. కాముకత్వంబున దుశ్చారిణియై వర్జ్యావర్జ్యంబులు విసర్జించి విహరింపుచుఁ గొన్నాళ్లకా యువతి యొకబోయకిల్లాలై కాపురంబు సేయుచు మద్యమాంసపాన భోజన ప్రవర్ధమాన శరీరయై వర్తిల్లుచు మాంసంబు వేఁడిన నా కిరాతుండు ప్రియా హృదయరంజనంబగునట్లుగా మృగవధార్థం బరణ్యంబునకుం జని చరియింపుచున్నంత నాకులట పలలంబులకు మొగంబువేల్పుచు నర్ధరాత్రంబున మైరేయపానపారవశ్యంబున నొడలెఱుంగక స్వకీయంబైన యజావిక గోమహిష వత్సంబుల దొడ్డిఁజొచ్చి మేకయను తలంపున నొక యావుదూడంబట్టి మెడగోసి నిరీక్షించి మనంబునం బరితపించుచు నొకపారి శివా యని స్మరించి శీఘ్రంబున నామాంసఖండం బాహరించి తత్కళేబరంబడవిప్రాంతంబున కీడ్చి శార్దూలనిపాతంబయ్యెనని నెపంబిడి యాక్రోశించినఁ గిరాతులందరు నాజాడ విమర్శించి నిజంబె కావగచిరి. అంతగొన్నాళ్లకా జఱభి కాలవశంబై దేహత్యాగంబు గావింప యమకింకరులు కాలపాశంబునఁగట్టి గద్దింపుచు దండధరుముందటఁ బెట్టిన నతండరుణీకృత నేత్రుండును మహోగ్రరోషావేశుండును నై దాని పుణ్యపాపంబు లరసి యఖిలపాపక్షయ హేతుకరంబైన శివస్మరణ నొకసారి నుడివినకతంబునఁ గృతాంతుండు ప్రశాం (తుండయ్యె).

Beginning :

అసమగ్రము. ఆదినుండి 65 వచనమునఁ గొంతదాఁకఁగలదు. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

భవానీమనోహరా, అను మకుటముతో ముగియు గద్యములు శివస్తోత్రాత్మకములు ఇందుఁ గలవు. కర్త పేరు కానరాదు. ఈ గద్యములు నూఱు ఉండదగును. తొలి పత్రమున మొదట 'భవానీశ శతకము వచనములు' అని వ్రాఁత కలదు.

No. 1433, భవానీమనోహరవచనములు.

BHAVÀNĪMANŌHARAVACANAMULU.

Substance, palm-leaf. Size, $9\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 4, Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair and free from mistakes.

Contains only a single passage which is found to be the 35th in the Ms.. described under No. 1432.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఒక్క వచనము మాత్రము కలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1434, భవానీమనోహరవచనములు.

BHAVĀNĪMANŌHARAVACANAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 6. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 18 (a). The other work herein is Nijalinga Cikkayya-katha 1 (a).

Incomplete.

Same work as that described under No. 1432.

(వి-వి.)—

అసమగ్రము. ఒక్క. వచనమే కలదు. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతర మిది కలదు.

1a నిజలింగ చిక్కయ్య కథ.

No. 1435. భవానీమనోహరవచనములు.

BHAVĀNĪMANŌHARAVACANAMULU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 78. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 68 (a). The other works herein are Gaṅgāvivāhamu. 1 (a). Caturvēdasāramu 17 (a). Śṛṅgārapadyamulu 58 (a) Guhēśalinga-śatakamu. 60 (a).

Contains 67 passages.

Same work as that described under No. 1432 ante.

(వి-వి.)—

అసమగ్రము. 67 వచనము లున్నవి. వ్రాంత యంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందీ గ్రంథాంతరములు గలవు.

1*a*, గంగావివాహము, 17*a*, చతుర్వేదసారము, 58*a*, శృంగారపద్యములు, 60*a*, గుహేశలింగశతకము.

No. 1436. భవానీమనోహరవచనములు.

BHAVĀNĪMANŌHARAVACANAMULU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 14. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, is bad and full of mistakes.

Begins on fol. 1(a). The other works herein are :—Paṇḍitāradhya caritra Part I 8(a) , Basavastuti 17(a).

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. 8 వచనములుమాత్ర మున్నవి. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందీ గ్రంథాంతరము లున్నవి.

8*a*, పండితారాధ్య చరిత్ర (ప్రమథగణమాలిక). 17, బసవస్తుతి.

No. 1437. భాగవతసారము.

BHĀGAVATASĀRAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1½ inches. Pages, 238. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 2a. The other work herein is Śrīrangamāhātmyamu 126a.

Contains from the beginning of the 2nd Skandha to the end of the 6th Skandha.

A Telugu summary of Vyāsa's Bhāgavata. The name of the author is Timmanarya, He is perhaps the same as Puṣpagiri Timmana. The Tamil Bhāgavata written in prose which is described under No. 432. of the Tamil descriptive Catalogue seems to have been written on the lines of the Telugu Bhāgavata of Puspagiri Timmayya.

Beginning :

సూతుండు శౌనకాది మహామునులంజూచి వింటిరా! మునులారా! ఇటువలె నుత్తర పుత్త్రుండడిగితే ప్రత్యుత్తరముగా శుకయోగి మహానుభావుండు పలికెను ఓ రాజేంద్రా! నీవడిగిన ప్రశ్నము మంచిది. ఇది పెద్దలు మెత్తురు వినందగినవి వేయు వేలుంగలవు. వాటిలో నీవడిగినవి ముఖ్యము. సంసారమగ్నులకు ఈ తత్వము తెలియగూడదు; పశు శిశు భార్యాదులమీది మోహముచేత కాలము క్రమించి కడపట చత్తురు. కాల మహిమకనియుంగానలేరు. విష్ణుతత్వము వినియువినలేరు. ప్రాణము విడుచునప్పుడు నారాయణ స్మరణసేయువానిదే భాగ్యము. సేవనే చేయందగువాండు, పూజింపందగునాండు పురుషోత్తముండే కాని అన్యుండు లేడు. బ్రహ్మధ్యానముసేయు పరమయోగులున్ను, హరిస్మరణనే సేయుదురు. ద్వాపరయుగమందు మాతండ్రి వ్యాసులు భాగవతము నిర్మించి నాచేతం జదివించెను నేనున్ను హరిగుణములకు లోనై చదివితిని.

End :

. . . . శ్రీవల్లభుని కృపగలవారికి శ్రేయస్సులు లేకపోవునా? వింటివా? పరీక్షిన్మహారాజా, అశ్వత్థామ బాణాగ్నిచేత ప్రాణహాని రానీయక నిన్ను రక్షించునట్టి యాదేవుండు మరుత్తులనున్ను రక్షించెను. ఈ మరుత్తులకథవిన్న వారికి ఆపదలుదొలంగును, సంపదలుగలుగునని శ్రీశుకులు పరీక్షిన్మహారాజుతో నానతిచ్చెనని సూతుండు శౌనకాది మహామునులకుం జెప్పెను. ఈ షష్ఠస్కంధము పరమపావనము, భాగవతసారము.

Colophon :

ఇది శ్రీ మహాభాగవత మహాపురాణ కవి తిమ్మనార్యుండు లోకోపకారముగా రచించిన వచనకావ్యం, భాగవతం, ద్వితీయస్కంధం సంపూర్ణం.

(వి-వి.)—

ద్వితీయ స్కంధాదినుండి షష్ఠస్కంధాంతము దాఁకఁగలదు.

అసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

వ్యాస ప్రణీతమయిన శ్రీ విష్ణు భాగవతమున కిది సంగ్రహరూపమయిన తెలుఁగు చేఁత. గ్రంథకర్త కవి తిమ్మనార్యుఁడు. ఈతఁడు పుష్పగిరి తిమ్మనకాఁడగును. అర వమున నొక వచన భాగవతము (నె 432 రు అరవపు కేటలాగుచూ) పుష్పగిరి తిమ్మ య్య తెలుఁగున రచించినదాని ననుసరించి రచింపబడినది గలదు. ఆ యరవరచనము నకు మూల మీ తెలుఁగు రచనము కావచ్చును.

గ్రంథాద్యంతములందు "తాతా గోపాలకృష్ణమ్మ భాగవతము. ప్రథమస్కంధం లేదు. షష్ఠస్కంధం" అని వ్రాఁతకలదు.

ఇందీ యితర గ్రంథాతరముగలదు :—126A శ్రీరంగమాహాత్మ్యము.

No. 1438 భారతకథాసూచి.

BHĀRATAKATHĀSŪCI.

Substance, paper. Size, 12½ × 8¼ inches. Pages, 557. Lines, 23 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 22 (a). The other work herein is Ranganāthōttara-rāmāyaṇa Kathāsuci 1 a.

Contains the substance of Ādi, Sabhā, Araṇya and Drōṇaparvas of the Sanskrit Mahābhārata, written in colloquial Telugu. The name of the author is not known.

Beginning :

౧. శ్రీహరిని తలుచుట. ౨ భారతమును పద్మకువలెను నిరూపించుట. ఈ గ్రంథ ము వినడమందు నూరు గోదానములయొక్క ఫలమనిన్ని దీనియొక్క చదవడమందు అన్ని నదులలో స్నానముచేశిన ఫలమనుట. భారత స్తోత్రము. ౪ వ్యాసులను స్తోత్రం చెయ్యడము. ౫ యీ గ్రంథారంభమందు నారాయణుడు మొదలైనటువంటి వారికి నమస్కరించి గ్రంథము ఆరంభించవలసినదని చెప్పుట. ౧ పౌరాణికుడైన వుగ్రశ్రవ స్సనె సూతుడు నైమిశారణ్యమందు శౌనక మహాముని యొక్క యజ్ఞమందు వున్నటు వంటి మహాఋషులను గురించి రావడము. 3 భారతకథయొక్క చెప్పడమందు సూతుణ్ని

పరించుట. ౪. సూతుడు మునులకు నమస్కరించి వారి ఆజ్ఞచాతను కూర్చుండడము. ౬. యెక్కడినుంచి నీవు వస్తావు అని ఋషులు అడగడము. ౮-౧౦. జనమేజయుడి యొక్క సర్పయాగమందు వైశంపాయనుడిచేతను చెప్పబడ్డటువంటి భారత కథలను పావిని తీర్థయాత్రచేస్కుని శమంతపంచకమునుంపాది మీ సమీపమును గురించి వస్తినని సూతుడు తెలుపుట. ౧౫. మీ సమీపమందు యే కథలు చెప్పతగ్గవి అని సూతుడు అడగడము. ౧౭. శ్రీవేదవ్యాసాజ్ఞచాతను వైశంపాయనుడు జనమేజయ సభయందు వినుపించిన భారతకథయొక్క వినడమందు వుత్సవం కలవారమని ఋషులు పలుకుట. ౨౨. శ్రీహరిని నమస్కరించి వ్యాసతాత్పర్యమును అగపరచుట. ౨౬.

End :

౨౦౫ . . . . . ద్రోణుడుపోగానే కౌరవ పాండవులు యేమిచేసినారని ప్రశ్న. ధనంజయుడు వేదవ్యాసులనుచూచి అడిగినాడు. నేను శత్రువులను కొడుతూవుండగా శూలపాణిఅయి వెళుతూవుండే పురుషుణ్ని చూస్తూవున్నాను భూమిని పాదములచేత స్పృశించడు. శూలమును విడిచిపెట్టడు. ఆ పురుషుడిచేత చంపబడ్డ శత్రువులను నేనే చంపినానని జనం తలుచుకుంటూ వున్నారు. ఆయన యెవరో నాకు చెప్పవలసినదని అర్జునుడు అడిగినాడు. ఓ అర్జునుడా బ్రహ్మలోకమొదటివాడైన శివుణ్ని చూచినావు. ఆయనను శరణుపొందు. స్తోత్రంచేసి నమస్కరించుమని శివుడుచేసిన త్రిపుర సంహారాదికమును బ్రహ్మదేవుడు మొదలైన దేవతలచేత చెయ్యబడ్డ ఈశ్వర స్తోత్రమునున్ను ఆ ఫలమును అంతా ఉపదేశంచేసి యీ శతరుద్రీయపఠనంవల్లనుండి ఈశ్వరుడు ప్రసన్నుడైతే కోరిన వరములను పొందవచ్చును. నీకు రక్షకుడు జనార్దనుడే. నీకు యెప్పుడు పరాజయంలేదని అర్జునుడితో పలికి వేదవ్యాసులవారు వెళ్లినారు. సంజయుడు ధృతరాష్ట్రుడికి యీ వృత్తాంతమంతాచెప్పి కర్ణ యుద్ధంచూచె కొరకు శిబిరముకు తిర్గీ వచ్చినాడనుట ౮౫.

ద్రోణపర్వం తెల్గు సూచి సమాప్తము.

(బి-వి.)—

ఆసమగ్రము. ఆది, సభా, రణ్య, ద్రోణపర్వముల కథా సూచి మాత్రమిందుఁగలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సంస్కృత మహాభారము ననుసరించి సంగ్రహముగా నిందు కథా విధానము సూచింపఁబడినది. ఈ సూచిలో సంస్కృత భారతము అధ్యాయ సంఖ్యయు శ్లోక సంఖ్యయుఁగూడఁగలదు. సంగ్రహముగా సంస్కృత భారతములోని విషయము నెఱుఁగఁగోరువారికిది మిక్కిలి యుపకరింపఁగలదు. దీనికి కర్త యెవ్వరో?

ఇందీగ్రంథాంతరముగలదు.

౧౩. రంగనాథోత్తర రామాయణ కథా సూచి.

No. 1439. భారతకథా సంగ్రహసూచి.

BHĀRATAKATHĀSANGRAHASŪCI.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8\frac{1}{8}$, Pages, 557. Lines, 23 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 22.

Contains only the Ādi, Sabhā, Araṇya and Drōṇaparvas.

This is written in the form of an index to the contents of the Telugu Bhārata.

The name of the author is not known.

Beginning :

శ్రీహరిని తలంచుట. భారతమును పద్మమువలె నిరూపించుట. ఈ గ్రంథము వినడమందు నూఱు గోదానములయొక్క ఫలమనిన్నీ దీనియొక్క చదవడమందు అన్ని నదులలో స్నానముచేసిన ఫలమనుట. భారత స్తోత్రము. వ్యాసులను స్తోత్రం చెయ్యడము. ఈ గ్రంథారంభమందు నారాయణుడు మొదలయినటువంటి వారికి నమస్కరించి గ్రంథము ఆరంబించవలసినదని చెప్పుట. పౌరాణికుడైన ఉగ్రశ్రవస్సనే సూతుడు నైమిశారణ్యమందు శౌనకమహామునియొక్క యజ్ఞమందు వున్నటువంటి మహర్షులనుగురించి రావడము. భారతకథయొక్క చెప్పడమందు సూతుణ్ణి వరించుట. సూతుడు మునులకు నమస్కరించి వారి ఆజ్ఞచేతను కూర్చుండడము. ఎక్కడినుంచి నీవు వస్తావు అని ఋషులు అడగడము. జనమేజయుడియొక్క సర్పయాగమందు వైశంపాయనుడిచేతను చెప్పబడ్డటువంటి భారతకథలను విని తీర్థయాత్రచేసుకుని సమంతపంచకమునుపొంది మీ సమీపమునుగురించి వస్తినని సూతుడు తెలుపుట.

End :

ఓ అర్జునుడా బ్రహ్మలో మొదటివాడైన శివుణ్ణి చూచినావు. ఆయనను శరణుపొందు. స్తోత్రంచేసి నమస్కరించుమని శివుడు చేసిన త్రిపుర సంహారాదికమును బ్రహ్మదేవుడు మొదలయిన దవతలచేత చెయ్యబడ్డ ఈశ్వర స్తోత్రమునున్ను ఆ ఫలమును అంతా ఉపదేశంచేసి ఈ శతరుద్రీయపఠనంవల్లనుండి ఈశ్వరుడు ప్రసన్నుడైతే కోరిన వరములను పొందవచ్చును. నీకు రక్షకుడు జనార్ధనుడే. నీకు యెప్పుడు పరాజయం లేదని అర్జునునితో పలికి వేదవ్యాసులవారు వెళ్లినారు. సంజయుడు ధృతరాష్ట్రుడికి ఈ వృత్తాంతమంతా చెప్పి కర్ణ యుద్ధం చూచేకొరకు శిబిరముకు తిరిగివచ్చినాడనుట.

ద్రోణపర్వం తెలుగు సూచి సమాప్తం.

(చి. వి.)—

అసమగ్రము. ఆది, సభారణ్య ద్రోణపర్వములు మాత్రము కలవు. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కవిత్రయమువారి యాంధ్ర మహాభారతము ననుసరించి విషయసూచివలె వాడుక తెలుంగులో వ్రాయంబడిన కథా సంగ్రహమిది. దీని రచయిత పేరు తెలియదు.

No. 1440. భారత సావిత్రి.

BHĀRATASĀVITRI.

Substance, palm-leaf. Size, 15 × 1⅛ inches. Pages, 20. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not quite free from mistakes.

Complete.

This is a rendering in Telugu prose of the Sanskrit work bearing the same name.

Beginning :

క. శ్రీజానకీ మనోహర
పూజిత చరణారవింద ! పూర్ణానందా !
రంజిత రవికర వికసిత
రాజీవ దళాయతాక్ష ! రంగాధ్యక్షా !

వ. అవధరింపుము ; ధర్మరాజు ద్వారకా నగరంబుననున్న శ్రీకృష్ణదేవునిం బిలుపించి కౌరవులకు దమకు సంధిసేయవలెనని ప్రార్థించి రాయభారంబు వనుప నద్దేవుండు హస్తినాపురంబునకుంబోయి తమ సారథియైన దారుకునింజూచి విదురుని యింటికై రథంబుచొరనిమ్మనిన నతండట్లుచేసె నంత నవ్విదురుండు నాగోపాలదేవుని నెదుర్కొని సాష్టాంగ దండప్రణామంబొనరించి లోకనాయకా ! మేలు కలుగ విజయం చేసితిరి. మీచరణారవిందంబులు గనుంగొని యెల్లభంగులఁ గృతార్థుండనైతి.

End :

కురుక్షేత్రంబు యజ్ఞవేదియు జనార్దనుండు యూపంబును దుర్యోధనుండు పశువును కర్ణుండు హవిస్సు పాంచాలి యరణియు భీమసేనుం డగ్నియు నర్జునుండు హోతయు భీష్మద్రోణులాజ్యంబును రణంబు యాగంబుగావించి ధర్మరాజు యజమానుండును గాండివంబు స్రుక్ స్రువంబులును సమస్త రాజసంఘంబులుగొని యాడ హోమంబు చేయించె నిది భారతసార సంగ్రహంబున భారత సావిత్రి యనంబరగు నెవ్వరేనియుఁ బ్రాతఃకాలంబున మధ్యాహ్నకాలంబున సాయంకాలంబున సంకట సమయంబున భయంబువచ్చిన వేళల భారత సావిత్రి పఠించినవారికి సకల కార్యంబులు సిద్ధించును సకలాపదలుదొలంగును సంవత్సరోపార్జితంబులయిన దురితంబులన్నియుఁ దొలంగును స్వర్ణ మాలికాలంకృతంబయిన వేయి ధేనువుల సత్పాత్రులకు దానంబుచేసిన ఫలంబు గల్గునని వేదవ్యాస వచనం బిది విన్నవారలకు పఠించిన వారలకు సకలైశ్వర్య భోగంబులును సంభవించు పుత్త్రపౌత్త్రాభివృద్ధిచెంది విష్ణుసాయుజ్యంబు జెందుదురని వేదవ్యాసుం డానతిచ్చెననిరి. యిది భారత సావిత్రి శ్లోకమాలికా సంగ్రహము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

సంస్కృతమున భారత సావిత్రి యనుపేరఁగల లఘు గ్రంథమున కిది తెలుఁగు వచన రచన. భారత సావిత్రి భారత సారసంగ్రహమను సంస్కృతగ్రంథములోని భాగమని యుండఁగలదు.

No. 1441. భారత సావిత్రి.

BHĀRATASĀVITRI.

Substance, palm-leaf. Size, 16¼ × 1½ inches. Pages, 14. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as the above.

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1442. భారత సావిత్రి.

BHĀRATASĀVITRI.

Substance, paper. Size, 7⅞ × 6⅛ inches. Pages, 9. Lines, 23 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1a of the MS. described under No. 1415 ante.

Complete.

Same work as that described under No. 1440.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమం దీవ్రాంతగలదు !—"విరోధి సం॥ భాద్రపద బ 3 సోమవారం".

ఇందీ గ్రంథాంతరమున్నది :—

5b గోవ్యాఘ్ర చరిత్ర.

No. 1443. భోజరాజీయము.

BHŌJARĀJĪYAMU.

Substance, paper. Size, 11¾ × 7 inches. Pages, 247. Lines, 19 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A rendering in prose of the stories in Bhōjarājīyamu which is in a metrical form. It is supposed that one of these two works must be the original for the other. The work described under R. No. 356, contains only some stanzas from Bhōjarājīyamu, and is different from the work under notice.

Beginning :

శ్లో॥ దత్తాత్రేయం హరిం కృష్ణం ఉన్మత్తానందదాయినమ్
దిగంబరం మునింబాలం పిశాచం జ్ఞానసాగరమ్
ఏతాని దశనామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః
సర్వపాప వినిర్ముక్తస్త ద్విష్ణోః పరమంపదమ్.
దశానన మునిశ్రేష్ఠం సత్యారణ్య నివాసినమ్
సహ్యపర్వత సంచారం దత్తాత్రేయ మహాగురుమ్.

తే. గరిమమై భోజరాజీయ కథలు దెలుపు
దత్తయోగిని మదిలోనఁ దలఁతు నెపుడు.

క. నీవచ్చిన కార్యమిపుడు
కావింతును భోజరాజ కథలెట్లన్నన్
భావించి వినినవారికిఁ
దావలమగు ధర్మబుద్ధి దత్తునికరుణన్.

వ॥ ఇటువంటి (కాం) భోజదేశమందు శృంగారనగరమనే పట్టణమేలుచు మహుం డనే రాజు దానధర్మదయాపరమూర్తియై బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర చాతుర్వర్ణ్యకుల జనులును వారివారి జాతిధర్మముల నడతలు దప్పక నడుచుకొమ్మని నియమించి నీతి మంత్రి సుమంత్రులనే ప్రధానుల బుద్ధులువిని కీర్తి సుకృతము లార్జించుచు. స్త్రీలు ముస్నూటఅఱువైమందిలో తన పట్టమహిషియైన శశిరేఖయందు సుదంతుడనే కుమారుడుకలిగి అతడు నానాట వృద్ధిబొంది బుద్ధిమంతుడై పితృమాతృ భక్తిగలిగి పెద్ద పిన్నల గుఱుతుతెలిసి శౌర్యౌదార్యముల ప్రసిద్ధికెక్కి రాజ్యపరిపాలన తండ్రియైనరాజుచేయఁగా సుఖంబున నున్నకాలంబున సకల భోగభాగ్యంబు లనుభవించుచు సకల జనులను పోషించుచువచ్చె. రాజుకు పూర్వజన్మ దుష్కర్మ ఫలప్రాప్తివల్ల కుష్ఠరోగంబుజనించి శరీర

కాంతి సౌందర్యంబులు విపరీతించి దేహమందు దుష్టవ్రణములు జనించి చీమున్ను రక్తమున్ను కారగా తన దేహము తనకే యసహ్యమై శరీరత్యాగము చేసెదనని చేయబోగా ఆకాశవాణి యోరాజా ఇప్పుడు శరీరత్యాగము చేస్తే ముందర కర్మఫలము అనుభవించ్చక తీరునా శరీరత్యాగము చేయవద్దు.

End :

అయ్యయ్యో ! బహు మోసంవచ్చెను. కొత్తనీళ్లువచ్చి పాతనీళ్లు కొంచుపోయను అన్నట్టు ద్రవ్యభూషణ రత్నవస్తువులున్ను నలుగురికి కన్యకలున్ను కొంచుపోయిరి. ఈ వంచన తెలియలేకపోతిమి. ఒకరి సొమ్ము అపహరించవలెనని తలిస్తే తమ సొమ్మున్ను పోవుననేది నిశ్చయమాయెను. అని విచారపడుతున్నవుండగా ఆ రథము అతిశీఘ్రముగా కనకావతీ పురముచేరెగనక అక్కడవున్న ద్రవ్యభూషణవస్తువులన్నిన్ని ఆ రథముమీద వుంచుకొని అతివేగముగా పట్టణాభిముఖమై యెగిరిపోయి తమపట్టణములో రథము వ్రాలెగనక అందుదిగిలిచి తమ తల్లిదండ్రులకు నమస్కరించి పెద్దలకు వందనమాచరించి శుభలగ్నమున తమతమ యిండ్లు ప్రవేశించి సుఖమై అన్యోన్యతములైవుండిరి గనుక సజ్జనసంగతి సౌఖ్య కరమనుట నిశ్చయము గనుక సుఖమైయుండిరి. అని భోజరాజునకు సర్వటి సిద్ధుడు చెప్పిన సజ్జన సాంగత్యేతిహాసమని దత్తాత్రేయులవారు కాంభోజరాజైన మహునికి ఆనతిచ్చిన వివరం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. చిన్నచిన్న గ్రంథపాతములు గలవు.

'భోజరాజీయ'మను ప్రబంధమునఁగల భోజరాజకథ లేయివి. ఆ ప్రబంధమునకీ వచనరచనమో దీనికా ప్రబంధమో మూలముకావలెను. ఆర్. నె 356 రున వర్ణితమైన రచన వేరు. అందు భోజరాజీయములోని పద్యములు గలవు. ఈ రచనము దానికంటె భిన్నమయినది.

No. 1444. భోజరాజీయము.

BHŌJARĀJĪYAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{4} \times 1$ inches. Pages, 377. Lines, 3 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good.

Incomplete.

Same work as the above. Begins from the story of Ratnamaṇḍana.

(వి-వి.)—

అసమగ్రము. రత్నమండన కథనుండి యిందుగలదు. వ్రాంత చక్కనిది. తప్ప లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1445. భోజరాజీయము.

BHŌJARĀJĪYAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{2} \times 1\frac{5}{8}$ inches. Pages, 198. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but contains mistakes.

Complete.

A free rendering in colloquial Telugu prose of the stories in Dvātrimśatsalabhānjukalakathalu. Some of the stanzas found in the work by Anantamātya are also found herein.

Beginning:

శ్రీ నారీనయనచకో
రానంద (సుధా)ంశుబింబహరి దశ్వ సహ
(స్రాసూనతేజ నిర్జర)
సేనాసం సేవ్యమాన శ్రీ నరసింహా.

వ. అవధరింపుము.

క. సూత్రకథ బోజరాజ (చ)
రిత్రం బానడుమ ధర్మ (రీతులు) నీతుల్
చిత్రకథ వైతలిర్పగ
శ్రోత్ర సుఖముగా నొనర్పc జొప్పడియుండుగా.

వ ఆ కథ యెటాలాగంటెను.

క. మహిత సముజ్వలతేజుcడు
విహితా(చా)రైకరతుcడు వీర వినోద
స్పృహుcడు బహుకా(ర్య) దక్షుcడు
మహుcడను కాంభోజరాజు మహిcగడునొప్పగా.

వ. యిటువంటి కాంభోజరాజు అతి భీకరమయిన పరాక్రమముగలిగి తన దేశ మందు యథారాజా తథాప్రజా యనే న్యాయము దప్పకుండా నడువడి కట్టడిజేసి ప్రజల కలిమిక సూయ లేక రాజ్యము చేస్తూ వుండెను. ఆ రాజు ధర్మ ప్రతిపాలన వల్లను, ప్రజలు నడిచే న్యాయమువల్లను, బ్రాహ్మణాశీర్వాదంవల్లను నెల మూడు వర్షాలు

కురిసి ముక్కారు పంటలున్ను పండుచున్ను రాకకు పుట్టెడు ధాన్యము అమ్మగాను సుఖిస్తూవున్న కొన్ని దినములకు, ఆ రాజుకు పురాకృతంవల్లను కుష్ఠురోగము సంభవించె గనక అవుషధాలు చాలా చేయించెను. ఎన్నిటను రోగ నివర్తి కాకవున్నందున ఆ రాజు అడవికిపోయి ప్రాణత్యాగము చేయబోగా వాయుదేవుడు ప్రత్యక్షమై వోయి రాజా శరీరత్యాగం యేలచేశేవు యింకొక్క జన్మానకైనా అనుభవించక తీరదు నీ రోగ నివర్తి అయ్యే వుపమానం చెప్పుతున్నాను. అది యేలాగంటెను గోదావరీ వృద్ధగంగ యనదగినది, పరమపావనియైన యీ మహానదికి బోయి స్నానం చేస్తివా నీ రోగము పోవును అని వాయు దేవుడు ధర్మోపదేశంచేశి చక్కాబోయెను.

End:

కాంభోజరాజు మహునికి కుష్టురోగ ప్రాప్తియు, గంగాభవాని మునికన్యయై వచ్చుటయు మహుడు భాగీరథి సంభాషించుటయు, మహునికి మంత్రోపదేశంబును; మహునికి దత్తయోగి దర్శనంబును, మహామహునికి రోగ నివర్తియు, శ్రీరంగ మహాత్మ్యంబును, హేమకూట ప్రభావంబును, ప్రయాగమాత్యంబును, ముక్తిగుండ దర్శనంబును, నాగకన్యలు ముక్తి గుండంబులో ప్రవేశించుటయు, భోజుని జన్మంబును, భోజరాజు స్వాహరి పోవుటయు, సర్పశిద్ధుని దర్శనంబును, శిద్ధునితో సహవాసంగా భోజుని పట్నములోగి ప్రవేశంచుటయును, కపటోపాయంబును, బంగారు మేడ పాత్రలు చేయించుటయును, నెలమాలి కట్టించుటయును, శబ్దవేది విద్యయు, శిద్ధుడు తిర్గి వచ్చుటయును, భోజరాజునకు ధూమవేది విద్య వుపదేశం శేయుటయును, సర్పశిద్ధుని కోపంబును, భోజరాజు శపించుటయును, శాప విముక్తియును, పంచభిక్ష మహత్యంబును, సదా బ్రహ్మచారి సదోపవాసుల కథయును, జాతరూపుని కథయును, కువలయాక్షి కథయును, కపట జార స్త్రీ కథయును, చండాల స్త్రీ కథయును, యింద్రద్యుమ్నుని కథయును, అతిథిసత్కార విశేషంబును, రత్నమండనుని కథయును, కుసుమగంధి కథయును, సూచికాభరణుని నాగభూషణి కథయును, ఆడయెలుక మొగయెలుక చిత్ర కథయును, బ్రాహ్మణాశీర్వాద మహిమయు, సావిత్రీ పాతివ్రత్య మహత్త్వంబును, సత్యవంతునికి సావిత్రిని పెండ్లి శేయుటయును, సావిత్రికి యమధర్మరాజు యిచ్చిన వరంబులును, యాగభూషణుడనే బ్రాహ్మణుని కథయును, రత్నమండనునికి వివాహంబు, బ్రహ్మరాక్షసుని దర్శనంబును, గోవుతో పులి చెప్పిన కథలును, చాకలిదాని కథయును, బ్రాహ్మణుని కొమారుడు వరహాజన్మంబు లెత్తుటయును, శ్రీ మహావిష్ణువు కపట శూద్ర వేషధారియై వచ్చుటయును, మదన రేఖ కథయును, మదన రేఖ గురుపుత్రుని వివాహంబును, తండ్రి మహారాజుకు మదన రేఖను వివాహంబు శేయుటయును, బ్రహ్మరాక్షసుని శాపవిమోచనంబును, రాజదంపతులు వైకుంఠానకుపోవుటయును, అగ్నిలో మునికథయును, అందసుమతియును, స్వర్ణకారుని చిత్ర కథయును, సర్వస్యగాత్రస్య శిరఃప్రధానంబను కథయును, పిచ్చగుంట కథయును, గోవు వ్యాఘ్రములకు స్వర్గలోక ప్రాప్తియు, ధర్మార్థ కామ మోక్షుల కథయును, మోక్షుని అన్నదానము

బును, మోక్షుడు వారణాసి పోవుటయును, అంగదుని కథయును, మోక్షుడు అన్నపూర్ణ విశాలాక్షి దర్శనంబు సేయుటయును, మోక్షునికి అన్నదాన ఫల సాదృశ్యంబును, అనసూయ మహాదేవి కథయును, అరుంధతీదేవి కథయును, మంజువాణి కథయును, చంచువాడు రాచగోమారుడై పుట్టుటయును, గంగాయాత్ర మహిమయు, వెంట్రుకాయ జన్మంబును, రెండో జన్మాన ఆంబోతుఅయి పుట్టుటయును, మూడో జన్మాన పంజరుండనే పేరునను, రాచ కొమారుడై పుట్టుటయును, చంచుదాని కథయును, పంజరుడు గంగ దెచ్చుటయును, బ్రహ్మ క్షత్ర వైశ్య శూద్రుల కథయును, బ్రాహ్మడు వడ్లబత్తుడు కంసాల సాలీడు కథయును, పంజరుని శాపంబును, పంజరుడు రాచ కొమార్తె చండాలత్వంబును, మోక్షుని దర్శనం చండాల దంపతులకు శాపవిమోచనంబవుటయు, మోక్షుని భార్యకు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ప్రసన్నంబవుటయు, మోక్షుని వైకుంఠపదప్రాప్తియు, వేదశర్మ జననంబు రాజాజ్ఞయు వేదశర్మని వివాహంబును, సుమతి అన్నదాన మహత్యంబును, వేదశర్మకు విష్ణులోక ప్రాప్తియు, చంద్రశేఖర మహారాజు కథయును, నీతి వాక్య విశేషంబులుగల భోజరాజీయం సంపూర్ణం.

ప్రమోదూత నామ సం॥ కార్తిక శు॥ 2 సోమవారము భోజరాజీయం గంగాపాత్రుల భాగీరథుడు దస్తూరీని వ్రాసి మాజేటి సర్వేశలింగాన్కు యిచ్చెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 356 రున వర్ణితమైనది. ద్వాత్రింశత్సాల భంజికల కథలను పేర ప్రసిద్ధమయిన కథల కిది వాడుక తెలుగు వచనము. అనంతామాత్యుని పద్య ప్రబంధరచనము పద్యము లిందుఁ గొన్ని గలవు.

No. 1446. భోజరాజీయము.

BHŌJARĀJĪYAMU.

Substance, palm-leaf. Size, 17 × 1¼ inches. Pages, 103. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but contains mistakes.

Incomplete.

Same work as that described under No. 1445 but the stanzas in Anantāmātya's work are not found herein.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వ వర్ణిత గ్రంథమును నె 1445 రును బోలినదే కాని, వచనరచన భేదించును. ఇంచు అనంతామాత్యుని భోజరాజీయ పద్యములు గానరావు.

No. 1447. భోజరాజీయము (వచనము).

BHŌJARĀJĪYAMU (PROSE).

Substance, palm-leaf. Size, 18⅞ × 1⅜ inches. Pages, 134. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above, but the arrangement of the chapters here in is according to that found in Anantāmātya's work.

(వి-వి.)—

అసమగ్రము. రెండవయాశ్వాసము లేదు. పంచమాశ్వాసము నడుమ నిలిచిపోయినది. వ్రాత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

ఇది పూర్వ వర్ణిత గ్రంథమే కాని, యనంతామాత్యుని గ్రంథము ప్రకార మిందాశ్వాసవిభాగము గలదు.

No. 1448. భోజరాజీయము (వచనము).

BHŌJARĀJĪYAMU (PROSE).

Substance, paper. Size, 10⅞ × 8½ inches. Pages, 81. Lines, 22 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair.

Incomplete.

Same work as the above, but contains some variations in the readings.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి ధర్మార్థ కామ మోక్షముల కథలలో కొంతదాఁక గలదు వ్రాఁత రెండు రకములఁగలది. తొలిది మంచిది. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వ వర్ణితమే కాని వచన రీతిలో కొంత కొంత భేదములు గలవు.

No. 1449. మధురమంగాపుంశ్చలీ లీలావిలాసము.

MADHURAMANGĀPUMŚCALĪ LĪLĀVILĀSAMU.

Substance, palm-leaf. Size, 12 × 1½ inches. Pages, 412. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Mode of writing, not good but free from mistakes.

Incomplete.

This is an obscene work describing the illicit connection between one Madhuramangama and Cinavengamarāyulu of Anegondi and other

princes. Vijayarāghavarāyulu of Tanjore, Venkōji, Rājārām Cokkanāthanāyudu etc., are some of the characters in this work.

Beginning :

ముద్దుమోకడయిన నిజస్వామిని మంగమతదీయ స్వామినైన రాయలదేవుని చరితలనె సంతత కాలక్షేపంబు చేయఁబడుచున్నదను మహోహర్షంబును నిటువలె నితని కాలక్షేపము బవుచున్నదని వినియెడువారికిని . . . . రచించ మించిన పంచాశద్విధ గుణకథా విధానంబుల నొప్పు వచనకావ్యంబు భవ్యంబు తత్సంగ్రహంబు హృదయ పుస్తకంబున గావించి ప్రత్యహంబు వినుపించుమన్న . . . . ననుం గౌఁగిటం గ్రుచ్చి మంచి మచ్చిక మాటల బుజ్జగించి నాచేతఁ గొన్ని చిత్రంబులతో వాచోవిధేయంబుగా ఆనెగొంది చిన వెంగమరాయ చారిత్రోపదంశయుక్త మధురమంగాపుంశ్చలీ లీలావిలాస . . . దధ్యన్న పాథేయంబను కథా కావ్యంబు పాఠంబుచేసి తత్ప్రభదినమొక్క కథగా వినిపించి మెప్పించెఁ దత్ప్రకారం బెట్టిదనిన. మళవప్రభు పూజితే శ్రీమదుత్పలా మహాదేవి చిత్తావధానం బిటువలె. ఒకానొక్క దినంబున వేధకొలువున : .. . అంటే పరాకని అంటే పరాకని ఉప్పిలాదేవి ముఖమై చేతులు ముగిడ్చి చెప్పిన ప్రకారము.

మొదటి కథ. కున్నమళవ లక్ష్మణమళవ రంగేంద్రు నిలువేల్పు ఉప్పలాదేవి పరాకు. చిత్తావధానంబున వినవధరించవలె మహిలో నొక గొందిలోనున్న ఆనెగొందిలోనున్నా తమ పెద్దలు పెద్దకాలంబు వెనకటికి నడచిన నడవడి యేమి తాము ఇత్తెఱంగున శతం . . . అని పదితో పదోకొండు అని అప్రసిద్ధంబుగావుండేదేమి అదిగాక ‘న సాహసమనారుహ్య నరోభద్రాణిపశ్యతి’ అని తొల్త విక్రమార్కుడు సాహసంబుచేసి అందుచేతనే అనేక కార్యాలెల్లా సాధించినాడు ఇప్పుడున్నా తాను పూరకే వుండేది అప్రయోజకము సాహసంచేతనే అధిక లాభములను పడయవలెను. అందుచేతను జయమాయెనా ఇచ్ఛించినట్టి కార్యమువెల్లా చేకూడుచున్నవి లేదా ‘యత్నేకృతే యదిసిద్ధ్యతికోత్రదోషః’ అందునుంచి హానివచ్చెనా సాహసంమీద యిట్లా వచ్చెననే పద్దైనా నిలిచివుండునే ‘యేనకేనాప్యుపాయేన ప్రసిద్ధః పురుషోభవేత్’ ఘటంభింద్యాత్ పటంభింద్యాత్ కుర్యాద్వాగార్దభస్వరం యేనకేనా ప్యుపాయేన ప్రసిద్ధః పురుషోభవేత్ అన్నాడనిన్ని సాహిసములో యేవగలో సాహసము చేతామని యోచించుతరిని లోకంలో శృంగారం అనేది మహా సొగసు ముందుగా శృంగార రసంలో సాహసంచేసి చూతాం ఇది లెస్సా. దక్కి యెంచినట్లల్లా సాధ్యమౌతూవచ్చి అపాయాలున్నా లేక కొనసాగిజితమాయెనా ఆమీద మరొక మెట్టుకు యెక్కుదాం మరొకవకసాహసాన్ని నిల్చి ఆరంభాన్నే కఠిన ప్రయాసలఁ జెందుకంటె కడవెడు అన్నమందు పాకవిమర్శకు ఒక్క మెతుకు పట్టిచూచినట్టు మాకు యే సాహసం చేసినా జయకాలమవునా అనే వివక్షకు ఉన్నతావునవుండి ఇదే తొల్త సోదనగనేది సౌఖ్యమని యెంచి.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత కన్నడమోడితో జిలుగై చదువ గుదురకున్నది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

ఇది వట్టి బండు బూతు వచనకావ్యము. నడుమ పెద్ద రగడకూడఁ గలదు. మధురమంగమ అనెగొంది చిన వెంగమరాయ.. మొదలగు దొరలతో సంబంధపడి నడపిన దుర్వ్యభిచార విషయములు కథలుగా నిందు వర్ణింపబడినవి. తంజావూరు విజయరాఘవరాయలు, వెంకోజి, రాజారాం, చొక్కనాథ నాయడు, మొదలగువారారాకాలపు వారి కథలలోఁ బ్రసక్తులైయున్నారు. ఇందుఁ గొంత నడచిన విషయమున్నది గాఁబోలును ఈ తుచ్ఛ రచన వివేకులు చదువరానిది. రచయిత పేరెఱుఁగరాదు.

No. 1450. రంగనాథోత్తర రామాయణ కథాసూచి.

RANGANĀTHŌTTHARARĀMĀYAṆAKATHĀSŪCI.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8\frac{1}{2}$ inches. Pages, 24. Lines, 26 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 1a of the MS. described under No. 1438 ante.

This is a summary of Ranganātharāmāyana. The name of the author is not known.

Beginning :

విష్ణుపదభక్తుడై గోనవంశజుడైన కోటగన్న క్షితీంద్రునికిన్ని అతని భార్యయైన అన్నమాంబికకున్ను కుమారుడైన బుద్ధ రాజు తెనుగునందు రామాయణం ద్విపదరూపంగా చెప్పి లోకములో సమస్త జనులు తన్ను నుతించగా తన మనస్సులో తలంచినవాడై ఇష్టదేవతా ధ్యానంచేయగా విష్ణు ప్రసన్నుడై నీవు నాకు భక్తుడ వైనందున నీ భక్తి గ్రహిస్తిని. నీ కోర్కె నీ కొమాళ్ల కాజ్ఞాపించి నీవు మావెంట వైకుంఠమునకు రమ్మని ఆ విష్ణు వంతర్ధాన మైనంతట ఆ బుద్ధ రాజు మమ్మును బిలిపించి తా నారంభించిన యీ కథ సమస్త జనులు కొనియాడేటట్టుగా మధురవాక్యములచేత రచించుడని చెప్పి పంపగా.

End :

వాలిని స్తుతించి అగ్నిసాక్షిగా అతనితో సఖ్యముచేసి అతని నెలవును పొంది కిష్కింధ వెడలినవాడై భూమి సంచరిస్తూ వొక వనభూమిలో నారదుని జూచి నమస్కరించి యీ వనమునకు మీరేల వస్తిరని అడుగగా నారదుడు మహా బలపరాక్రమశాలివైన నీకు మర్త్యులతోడి యుద్ధ మెందుకు యముని లోకమునకు పోయి యముని జయించినట్టయితే సమస్తలోకములనున్ను జయించినట్టౌనని నారదునిచేత ప్రేరేపకుడై యమలోకమునకు వెళ్లెననుట.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్నది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

తెలుఁగున ద్విపద రూపమునను న్న రంగనాథోత్తర రామాయణమున కిది సంగ్రహ రూపమయిన వచన సూచి. కర్త పేరెఱుఁగరాదు.

No. 1451. వచన భారతము.

VACANABHĀRATAMU.

Substance, palm-leaf. Size, 18 × 1½ inches. Pages, 898. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as that described under R. No. 115.

(వి-వి.)—

అసమగ్రము. అసమగ్రముగా ఆదిపర్వము మాత్రము కలదు. వ్రాంత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది ఆర్. నె 115 రున వర్ణితమైనదే.

No. 1452. విక్రమార్కుని కథలు.

VIKRAMĀRKUNIKATHALU.

Substance, palm-leaf. Size, 17¼ × 1½ inches. Pages, 98. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete.

A Telugu rendering of the Sanskrit Dvātrimśatsālabhañjikā katha. The name of the author is not known.

This work was written in a metrical form by Gōpurāju.

Beginning :

కైలాస పర్వతమందు, పార్వతి పరమేశ్వరుడున్ను విహారము చేసేవేళ పార్వతీదేవి పరమేశ్వరుణ్ణిచూచి వింతకథలు యేమైనా వుండెనా అనతీయవలెనని అడుగగా ఈశ్వరుడు పార్వతినిఙూచి తునుపు అనేక కథలు చెప్పితిని. ఇకను విక్రమార్కుడు యొక్క సింహాసనాన వుండే ప్రతిమలు చెప్పే కథలు గలవు. అవి యేలాగంటేను, ఉజినీ మహాంకాళి అనే పట్నంలోను, చంద్రగుప్తుడనే బ్రాహ్మణుడు గలడు.

End :

అప్పుడు మీరు ముప్పై రెండు కథలు చెప్పితే మీకు శాపవిమోచన అవుతున్నది. అనగానున్నా యిన్నాళ్లి దనుకా నీరాకకు యెదురుచూస్తు వుంటిమి. నీవల్లాన మాకు శాపవిమోచనమాయెను. మేము తిరిగీ పార్వతీ సన్నిధానమునకు పోతున్నాము. నీవు ఆచంద్రార్కంగాను రాజ్యం యేలుతూ వుండుమని చెప్పి ప్రతిమలు పార్వతీ సన్నిధానానకు బోయెను. భోజుడు రాజ్యం చేస్తువుండెను. ఈ కథలు యెవరు వ్రాసినా ఎవరు చదివినా ఎవరు వినినా ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగాను సుఖాన వుందురు. అంతమందు సాయుజ్య కైలాసము గల్గును.

గ్రంథావసానమున ప్రతి విలేఖకు డిట్లు వ్రాసికొనెను :—

"నల నామ సంవత్సర ఫాల్గున బహుళ 3 బుధవారాన కావలి బొర్రయ్య గారికి వాడపల్లి వీర్రాజు విక్రమార్క చరిత్ర ముప్పై రెండు కథలున్ను సంపూర్ణంగాను వ్రాయించి యిప్పించెను."

సమగ్రము. వ్రాంత బాగుగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

సంస్కృతమునగల 'ద్వాత్రింశత్సాల భంజికాకథ'ల కిది తెలుఁగు చేఁత. ఈ కథలనే గోపరాజు పద్యకృతిగా రచించెను. దీనికర్త పేరెఱుఁగరాదు. ఇది వాడుక తెలుఁగున రచింపఁబడినది.

No. 1453. వినోద కథలు.

VINŌDAKATHALU.

Substance, paper. Size, $9\frac{5}{8} \times 7\frac{1}{2}$ inches. Pages, 78. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 87a. The other works herein are—

Surābhāṇḍēsvaramu 1a, Gōpālalilāsudhālahari 41a.

Complete.

Contains 22 humorous short stories written by one Tātācarya at the instance of Mr. C. P. Brown.

The following notes of Mr. Brown furnishes the description :—

"Some additional stories are written in "Telugu Letters, Vol. 3 of 1840, page 252."

"Preface to the Tatachari Tales or Popular Telugu Tales.

"The anecdotes collected in this volume were chiefly related to me by a Telugu Brahman named Tatachari, in the year 1842. He was a tall stout man about fifty years of age, a humorist thoroughly versed in Sanskrit learning, very learned and eloquent, most modest and humble; he died in my employ. He was a poet, a rhetorician and a logician, skilled in medicine and astronomy. I read some of the Telugu poets with him; and in the course of amusing conversations he related to me the tales here preserved."

"Tatachari was acquainted with Sanskrit alone, beyond his native Telugu. He had made some attempts to learn Kannadi: a language closely connected with Telugu and using the same alphabet. He declared his belief that the Tamils were descended from the monkeys who formed the army commanded by Hanuman in the service of Rama. This he proved thus; look at the present race, a weak scraggy dwarfish set of blacks: observe their simian cheekbones and above all listen to their horrid chatter."

Beginning :

ఏకాదశి తాంబూలపు కథ.

ఒక బ్రాహ్మణుడు వక అగ్రహారములో ఏకాదశినాడు తాంబూలం వేసుకుంటూ వుండెను. యింక వక బ్రాహ్మణుడుచూచి అయ్యో వోయి బ్రాహ్మణుడా తెలిసినవాడ వైయ్యుండిన్ని ఏకాదశినాడు ప్రొద్దుననె యిట్లా తాంబూలం వేసుకోవడం యుక్తమేనా అని అడగగా వుల్లిగడ్డల కంపు పోవద్దా అని చెప్పెను. . . . . .

End :

. . . . . ఆ బండిలోవుండిన సొమ్ములపెట్టె కనపడక పోయెను. అందువల్ల తిరిగీ ఆబిడవద్దికి పరిగెత్తి ఆ పూడిచిన మన్ను కొంచము యివతలకి తీశి ఆ పెట్టె యెక్కడనని విచారించెను. అందుకు ఆమె తాను దాచిన స్థళము తెలియచేసెను. తరువాత ఆ బండివాడు ఆ పొదవద్దికి పోయి పెట్టెచూచి పొదలో చెయిపెట్టి పెట్టె యీవలపొయ్యేటప్పటికి అందులో వక పెద్ద త్రాచువుండి కరిచినందువల్ల చచ్చెను. పిమ్మట కొంతసేపటికి ఆ పిల్లకాయలు ఆకలియెత్తి భోరన యేడుస్తువుండిరి. అపాము పొదలోనుంచి లేచి దారిలోకివచ్చి మార్గస్తులను అడ్డగించసాగెను. అందులో కొందరు యీ పాముచేసే కృత్యములువల్ల అది కరవరాలేదనిన్ని అది వుండేచోట యేదో వక వింతవుండుననిన్ని యోచించి దాన్ని వెంబడించి పొయ్యేవరకు అది వాండ్లను పిలుచుకునిపోయి ఆబండివుండే చోటున్ను ఆస్త్రీని పూడ్చిన గొయ్యిన్ని చూపించెను. అది వాండ్లుచూచి ఆ పల్లములోవుండే మన్నంతాతోడి ఆస్త్రీని లేవదీసి ఆమె చిన్నవాండ్లతోకూడా ఆ సమీప గ్రామానికి తీసుకునిపోయి వక బ్రాహ్మణ యింటవుంచి తాము వెళ్లిపోయిరి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

సి. పి. బ్రౌను దొరగారు తాతాచార్యులను వారివలన విని వ్రాయించిన చమత్కార కథలు 22 ఇందుఁగలవు.

ఇందీ గ్రంథాంతరము లున్నవి.

1a సురాభాండేశ్వరము. 41 a గోపాల లీలా సుధాలహరి.

No. 1454. విష్ణుపురాణము.
VIṢṆUPURĀṆAMU.

Substance, paper. Size, 12½ × 8 inches. Pages, 576. Lines, 23 on a page. Character, Telugu. Condition. slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as that described under R. No. 310.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. ఇది ఆర్. నె 310 రున వర్ణితమైనది.

No: 1455. వేంకటాచలమాహాత్మ్యము (వచనము).
VĒNKATĀCALAMĀHĀTMYAMU (PROSE).

Substance, palm-leaf. Size, 11½ × 1½ inches. Pages, 12. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and contains mistakes.

Complete.

A prose rendering in colloquial Telugu of Vēnkatācalamāhātmya, describing the greatness of God Vēnkatēsvara as contained in the Vārāhapurāṇa. The name of the author is not known.

Beginning :

శ్రీ నారాయణవనమందు మిత్రవర్మ ఆనే రాజు ప్రభుత్వం చేస్తూ ఉండును. ఆతనికి ఆకాశ రాజు పుట్టును. ఆకాశ రాజు యాగార్థంగాను సువర్ణ నాంగలితో భూశోధనార్థంగా దున్నినంతలో విత్తనాలు చల్లేవాడై వుండగా నాంగలిలో తగులుకొని వున్న వొక పద్మంలో శిశువు కనబడెను.

End :

ఇదంతా చూచి సంతోషించి శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆకాశ రాజును పిలిచి నీకు కావలసిన వివరం అడుగుమనగా అప్పుడు ఆకాశ రాజు అడిగిన వివరం, మీయొక్క సేవ యిక్కడ నిరంతరం కావలెను. మీ పాదారవిందములల్లో భక్తి

నాకు వుండవలెను అని అడిగినందుకు ఆలాగే వరం యిచ్చినానని చెప్పినారు. ఆనంతరం శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుల అనుజ్ఞ తీసుకుని బ్రహ్మాదిదేవతలు వారివారి జాగా చేరినారు. ఇంకా పోగల . . . . పుచ్చుకొని పోయినారు. శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామివారున్నూ అది మొదలుకొని తిరుమలలోనున్ను ఇక్కడానున్నూ ప్రత్యక్షంగా వేంచేసివున్నారు.

Colophon :

ఇది వారాహ పురాణమందు వేంకటాచలమహాత్మ్యమందు ధరణీ వరాహ సంవాదమందు వున్నది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

వారాహ పురాణమందలి వేంకటేశ్వర మాహాత్మ్యమున కిది వాడుక తెలుగు వచన రచనము. కర్తపేరెఱుఁగరాదు.

No. 1456. వేంకటేశ్వర వచనములు.

VĒNKATĒŚVARAVACANAMULU.

Substance, palm-leaf. Size, $10\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 200. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete, breaks off in the 154th passage.

This is only a portion of a work written in praise of God Viṣṇu probably in 200 passages each ending with 'Sri Vēnkatēsvarā.' The name of the author is not known.

Beginning :

శ్రీ వేంకటగిరి దేవా నాదేహంబు మీరుండెడి నిత్య నివాసంబు. నాజ్ఞాన విజ్ఞానంబులు మీ యుభయపార్శ్వంబుల దీపంబులు. నాముకుళజలజమల యూర్పులు మీ యిరుదెసలం బట్టెడు నాలవట్టంబులు. నా మనోనురాగంబు మీకుఁ జంద్రకావి వలువ. మీకు మ్రొక్క నెత్తిన చేతులు రెండును మకర తోరణంబులు. నా భక్తియే మీకు సింహాసనంబు. నా మేనంబొడమిన పులకలు మీకు గుములుగూర్చి సమర్పించిన పూబంతులు. మిమ్ము నుతియించిన నుతుల యక్షరరవంబులు బేరీభాంకార ఘంటానినాదంబులు. నాపుణ్య పరిపాక ఫలంబులు మీకు నైవేద్య తాంబూలాదులు. మదీయ నిత్య సేవాసమయ నిరీక్షణంబులు మీ సర్వాంగంబుల నలందినతట్టు పునుగు. నా సాత్త్వికగుణంబులు మీకు ధూపపరిమళంబులు. నీవు దేవుండవు. నే నర్చకుండను. ఈ రీతి నిత్యోత్సవంబు నాయందు నవధరింపఁగదవే శ్రీ వేంకటేశ్వరా.

End :

కేశవ, నారాయణ, మాధవ, గోవింద, విష్ణు, మధుసూదన, త్రివిక్రమ, వామన శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదర, సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, పురుషోత్తమ, అధోక్షజ, నారసింహ, అచ్యుత, జనార్దన, ఉపేంద్ర, హరి, శ్రీకృష్ణులని యెడు చతుర్వింశతి నామంబులు ముక్తికిందావులు, పుణ్యములకునికిపట్టు నుతియిం.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి 154 వచనమునఁ గొంతపట్టుదాఁకఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు, అల్పముగాఁగలవు.

'శ్రీ వేంకటేశ్వరా' అను మకుటము గలిగి విష్ణుస్తుతి ప్రశంసాపరములయిన వచనము లిందుఁగలవు. అవి రెండువందలుండునేమో! శ్రీ విశిష్టాద్వైతమత ప్రసక్తి యీ వచనములందుఁ గానఁనగును. కర్తపేరెఱుఁగరాదు.

No. 1457. వేంకటేశ్వర వచనములు.

VĒNKATĒŚVARAVACANAMULU.

Substance, palm-leaf. Size, 14⅜ × 1¼ inches. Pages, 11. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 84 (b). The other works herein are Kālahastilingaśatakamu (a), Nāmalingānuśāsanaṭīka I5 (a), Kāvēṭiranganāthaśatakamu 25 (a).

Contains only the first 19 passages.

Same work as that described under No. 1456.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి 19 వచనములున్నవి. వ్రాఁత మిక్కిలి ప్రాఁతతీరు గలది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

ఇందీ గ్రంథాంతరములున్నవి.

1*a* కాళహస్తి లింగశతకము, 15a నామలింగానుశాసన టీక, 25a కావేటి రంగనాథ శతకము.

No. 1458. శఠకోపవిన్నపములు.

ŚAṬHAKŌPAVINNAPAMULU.

Substance, palm-leaf. Size. 14⅞ × 1¼ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 77a of the MS. described under No. 1398 ante.

Incomplete.

Contains only one passage which is a prayer to Viṣṇu by Śathakopamuni. This is perhaps the Telugu rendering of the original in Tamil.

Beginning :

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా మీకు పునః పునః ప్రదక్షిణ నమస్కారంబు చేసినా తుచ్ఛ మనస్సున మిమ్ము వర్ణించెదన వాక్పతి బృహస్పతి దివస్పతులకైన వర్ణింపనలవిగాని మీ దివ్య తిరునామములు వర్ణింపుచున్నాడనే దేవ అచ్యుత అనంత ఆశ్రితరక్షక అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా ! ఆదిమధ్యాంతరహిత.

End :

శరణాగత వజ్రపంజరా నా దురితంబులు ఖండించి మీ దాసానుదాసులకు దాసుండనై వర్తించే బుద్ధిపుట్టించి నా దుర్గుణంబులుచూడక మీ పతితపావన బిరుదు ప్రతిష్ఠించి పతితుండనైన నన్ను రక్షించవే ఆశ్రిత జనమందార అఖిలలోకాధార అఘదూర నమోనమో లక్ష్మీవల్లభా !

(వి-వి.)—

అసమగ్రము. ఒక్క వచనమేకలదు. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శఠకోపముని విష్ణుదేవునిఁగూర్చి చేసిన స్తుతి కిది తెలుఁగు వచనము గావచ్చును. మూలము ద్రవిడ భాషనుండును గాఁబోలును. అసమగ్రమగు నీగ్రంథమునుగూర్చి తెలియదగిన దింతకంటె లేదు.

No. 1459. శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, paper. Size. 8½×6⅝ inches. Pages, 45. Lines, 29 on a page. Character, Telugu, Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 24a. The other work herein is Sāmbanighaṇṭuvu 1 a.

Incomplete.

Contains only 13 stories related by a parrot called Prabhāvati to a Vaisya lady, with a view to teaching her morals. The name of the author is not known.

Beginning :

శ్రీ కైలాస పర్వతమందు పరమేశ్వరుడు ప్రమథగణాలు సేవింపగాను తుంబురు నారదాదులు సంగీతం పాడగాను, ఒకనాటి రాత్రి సరిపొద్దువేళ పార్వతీదేవి పరమేశ్వరుని

చూచి లోకమందు వింతకథలు యేమయినా కలవా అని అడిగితేను పరమేశ్వరుడు ఆన తిచ్చిన వివరం. ఇదివరకు శానా కథలు చెప్పితిని. అయితే విక్రమార్కుడు పర కాయ ప్రవేశవిద్య అభ్యసించి వుండగాను కంసాలివాడు విక్రమార్కునితో స్నేహంచేసి వంచనగా ఆ విద్య గ్రహించెను. ఒకనాడు ఇద్దరున్ను పొటేళ్ల పోట్లాడవిడిచిరి. పోట్లాడుచూ వుండగాను విక్రమార్కుని పొటేలు మూర్ఛపోయె గనుక విక్రమార్కునికి కోపంవచ్చి తాశీఘ్రంతన శరీరం ఆవలవుంచి తాను పొటేలు శరీరంలో ప్రవేశించి యుద్ధంశాయగానుచూచి కంసాలివాడు తన శరీరం ఆవలవుంచి విక్రమార్కుని శరీరం ప్రవేశించి తన శరీరం నరికివేసెను.

End :

నీవు మహాసాహసివి. మమ్మును సహితం వంచనచేస్తివి. నీ నిమిత్తం మూడు దినాలనుంచీని నిద్రా ఆహారం లేక చచ్చిపోతిమి. దొంగముండవు నిన్ను నమ్మరాదంటే అప్పుడు పద్మావతి చెప్పినమాట. మిమ్ముల నమ్మవచ్చునా మగవాళ్ల సర్వదానమ్మరాదు. మూడు దినాలనుండి నా శరీరం కృశమాయెను. ఇదిగో నా రొమ్ము చూడు. గుండె తల్లడిస్తున్నది. అని వానిచెయ్యి తీసి తన రొమ్మున వుంచుకోగా నిన్ను నమ్మరాదని దొంగ అనగా అయితే నీవూ నేనూ ఒక సత్యం చేసుకోవలెను.

(వి-వి.)—

అసమగ్రము. 13 కథలు మాత్రమున్నవి. ప్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

కదిరిపతి నాయకుని పద్య శుకసప్తతిలోని కథల మాదిరినే ఇందు కథలున్నవి. కాని కథారీతులు భేదించును. ప్రభావతి యను చిలుక కోమటి భామినికి నీతి ప్రయోజనమునకై చెప్పు శృంగారకథ లివి. రచయిత పేరెఱుఁగరాదు.

ఇందే యితర గ్రంథముగలదు. 1a సాంబ నిఘంటువు.

No. 1460 శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, paper. Size, 12½ × 8 inches. Pages, 80. Lines, 24 and 25 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good.

Begins on fol. 1a of the MS. described under No. 1420.

Incomplete.

Same work as the above, but contains some different readi ngs.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి పదునైదవ కథ ముగియుదాఁకఁగలదు. 80 పుటలో పదునాల్గవ కథ అసమగ్రముగా విడువఁబడినది. పిదప 86 పుటలో పదునైదవ కథ.

గ్రారంభమునుండికలదు. వ్రాఁత చక్కనిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది. పూర్ణవర్ణిత గ్రంథమే కాని పాఠభేదములు గలవు.

ఇందీ గ్రంథాంతరములుగలవు.

41a దిలారాం కథ, 97a కుచేలో పాఖ్యానము, 144a సారంగధర చరిత్ర (ద్విపద) 225a గురుబోధ, 261a వేదాంత వార్తకము.

No. 1461. శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, palm-leaf. Size, 12$\frac{7}{8}$ × 1 inches. Pages, 208. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete. Contains from the beginning to a portion in the 14th story.

Same work as the above.

(వి-వి.)—

ఆదినుండి పదునాల్గవ కథలో కొంతదాఁక గలదు.

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 1462. శుకసప్తతి.

ŚUKASAPTATI.

Substance, paper. Size, 12$\frac{1}{4}$ × 7$\frac{3}{4}$ inches. Pages, 58. Lines, 22 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 348a.

Contains only four stories, the last two of which are incomplete.

Same work as that described under No. 1459.

(వి-వి.)—

అసమగ్రము. నాల్గు కథలు మాత్రమే కలవు. కడపటి రెండు అసమగ్రములు. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. నడుమ కొన్ని కాగితములు వ్రాఁత లేనివి గలవు.

పూర్వము వోలె.

No. 1463. శ్రీరంగమాహాత్మ్యము.

ŚRĪRANGAMĀHĀTMYAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1½ inches. Pages, 60. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 126. The other work herein is Bhāgavatasāramu 2a.

Complete in 9 Adhyayas.

A prose rendering in Telugu of the same work in Sanskrit. This is also known as Tulākāvērīmāhātmyamu.

The name of the author is Vijayaranga Cokkanātha Bhūpāla.

Beginning :

శ్రీ విష్ణుభక్తాగ్రగణ్యుండైన నారదమహామునివరేణ్యుండు, మహానుభావుండైన మహాదేవుని నుద్దేశించి, దేవదేవభవద్దివ్యముఖారవిందగళితంబైన వచనమకరందంబులచే మూఁడు లోకంబులంగల వృత్తాంతంబులన్నియు శ్రవణపుటంబులచేఁ దృప్తింబొందితి. అందు పుణ్యతీర్థంబులును, పుణ్యక్షేత్రంబులును, గంగాది పుణ్యనదులును తక్కుంగల రాజర్షి దేవచరిత్రంబులు వర్ణించు వేళ కావేరీ మాహాత్మ్యంబు ప్రశంసించితిరి. అప్పుడు శ్రీరంగంబునఁ బరఁగిన విష్ణుస్థలం బొక్కటిగలదని సంక్షేపంబుగ నాజ్ఞవడసితిరి. మహేశ్వరా! ఆ శ్రీరంగమాహాత్మ్యంబు సకల పాపనివారణంబౌను, పుణ్యాభివృద్ధికరంబునునగు గావున సవిస్తారంబుగ వినంగోరెద.

End :

ఈ యితిహాసంబు వ్రాసిన, పఠియించిన, విన్న, బ్రాహ్మణుండు వేదవేదాంగ పారాయణుండగు క్షత్రియుండు సమస్త మహామండలంబునకు నేకాదిత్యంబు సేయు దిపత్యంబున (నేలు) వైశ్యుండు కోటికిఁ బడగెత్తు. శూద్రుండు సకల శుభంబుల నొందు. ఆయురారోగ్యవిజయంబులఁ జేకొను, పుత్రపౌత్రసమృద్ధిగ భాగ్యంబులఁ గొందురు. చదివిన, వ్రాశిన, వినినవారలకు ఆయురారోగ్యైశ్వర్యంబులు గలుగునని నారాయణమూర్తి యానతిచ్చిరి. ఇట్లు తులితముకుందచరణారవిందవందననిరంతరానందంబును నొందుదురని మహాదేవుండు నారదమహామునికి నానతి యొసఁగె.

Colophon ;

ఇది శ్రీ విజయరంగచొక్కనాథభూపాలక ప్రణీతంబైన శ్రీరంగమాహాత్మ్యంబు (చత్తుర్థాధ్యాయాంతమున).

“ సోమావీరయ్యగ్రంథము ” శార్వరినామ సంవత్సరం చైత్ర శు ౧౨ సోమవారం ప్రతి సంపూర్ణం.

అని గ్రంథాంతంబునఁ గలదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

తులాకావేరీమాహాత్మ్యమని నామాంతరముగల శ్రీరంగమాహాత్మ్యమున కిది తెలుఁగు వచనరచన. గ్రంథకర్త విజయరంగచొక్కనాథభూపాలుఁడు.

ఇందే గ్రంథాంతరము గలదు. 2a భాగవతసారము.

No. 1464. సింహాగిరి నరహరి వచనములు.
SIMHAGIRINARAHARIVACANAMULU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 11, Lines, 5 on a page. Appearance, old, Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 84b of the MS. described under No. 1398 ante.

A Śrivaiṣṇava work written in praise of God Viṣṇu worshipped in Simhākula.

Beginning :

దేవా ! జయజయా ! పరంధామ ! పరమపురుష. ! పరమాత్మ ! ప్రకాశ ! అచ్యుత ! అచలాచల అవ్యక్త ! అగణిత . . . . . అనాదిపతియైన స్వామీ సింహగిరి నరహరి నమో నమో దయానిధీ !

End :

ఏడు రామాయణంబులు పదునెనిమిది పురాణంబులు, ద్వాదశ స్కంధంబులు, భగవద్గీతలు, సహస్రనామంబులు మొదలయినవి చదివినేమి వినినేమి వ్రాసినేమి సంకీర్తనకు వెయ్యో పాలింటికి సరిరావు కడమ సంకీర్తనలు అనేకర్లు విన్నారు. ఇందుకు తప్పరాదు. మీ శంఖ చక్రంబులాన మీ చరణ పాదపద్మంబులాన నారయణ నారాయణ అనే మంత్రంబు అనినేమి దూది కొండలమీద వట బీజమాత్రం అగ్నిహోత్రుడు ప్రవేశించిన దగ్ధంబైపోదా శ్రీ వైష్ణవులే బ్రాహ్మణులు శ్రీ వైష్ణవులే యిహపర సాధకులు అది యెట్లన్నను,

శ్లో. శ్వపచోపి మహీపాల విష్ణుభక్తో ద్విజాదికః
విష్ణుభక్తి విహీనస్తు యతిశ్చ శ్వపచాధమః.

అనెడు వాక్యంబులు ఈశ్వరుడు ఆతనిచ్చిగాడు గాన మీ దాసులకుఁ గులగోత్రంబు లెన్న నేమిటికి మా యతిరామానుజముని పరందాతౌరు అనాదిపతియైన సింహగిరి నరహరి నమో నమో దయానిధీ !

(వి-వి.)—

అసమగ్రము వ్రాంతయంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

విష్ణుస్తుత్యాత్మకములయిన యీవచనములు ‘ సింహగిరి నరసింహ నమో నమో దయానిధీ ’ అను మకుటముగలవి. ఇందు విశిష్టాద్వైతమత సంప్రదాయములు గానవచ్చును. కర్త పేరెఱుఁగరాదు. పాటలు మున్నగునవి ఇందీ యితర గ్రంథములు.

No. 1465. హాలాస్య మాహాత్మ్యము

HÁLĀSYAMÁHĀTMYAMU.

Substance, palm-leaf. Size, 19 × 2 inches. Pages, 324. Lines, 9 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as that described under R. No. 215.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము కొంచెము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 215 రున వర్ణితమైనదే.

No. 1466. హాలాస్య మాహాత్మ్యము.

HÁLĀSYAMÀHÀTMYAMU.

Substance, palm-leaf. Size, $2\frac{1}{4} \times 5\frac{1}{2}$ inches. Pages, 494. Lines, 12 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు. పూర్వము వోలె.

GENERAL INDEX.

Telugu Descriptive Catalogue Vo. VI.

[ప-రా.—అడుగున గీతగీయఁబడిన పేళ్లుగల గ్రంథము లీ కేటలాగునందు వర్ణింపబడినవి.]

అనంతామాత్య 1447
అప్పయ్య 1729
అలహాబాదు 1729
ఆనెగొంది 1768
ఉత్తర గోపురకథ పట్టు 1720, 1721
ఉత్తరరామాయణ సంగ్రహము 1722
కంబుకంధర చరిత్ర 1724
కడప 1729
కథా సరిత్సాగర 1747
కలకత్తా—1729
కామీరూప కథ 1723, 1725, 1738
కావేటి రంగనాథ శతకము 1774
కాశి 1729
కాశికా వచనములు 1725
కాశికా ధీశ్వర వచనము 1726
కాశీఖండ 1726, 1727
కాశీ మహిమార్థ దర్పణము 1726, 1727
కాశీయాత్ర చరిత్ర 1727
కాళహస్తిలింగ శతకము 1774
కీరబ హత్తరి 1738, 1739
కుచేలోపాఖ్యానము 1740, 1777
కురవంజి 1722
కృష్ణరాయకవి-తడకమళ్ల 1724
కృష్ణార్జున సంవాదము 1729
కృష్ణాష్టోత్తరశత నామావళి 1721
కేదారేశ్వర వ్రత కథ 1730, 1731
క్రైస్తవ పురాణ కథా సంక్షేపము 1732
క్రైస్తవ మత గ్రంథము 1733
గంగ రాజు 1745
గంజాము 1729
గజ్పూరు 1729
గయ 1729
గయోపాఖ్యానము 1729
గరుడాచల విలాసము 1734, 1735
గుత్తెనదీవి రామాయణము 1721
గురుబోధ 1740, 1777
గొడుగుల వచనము 1721
గోపాల కృష్ణమ్మ-తాతా 1756
గోపాల లీలా సుధాలహరి 1770, 1772
గోపు రాజు 1770
గోవ్యాఘ్ర చరిత్ర 1734, 1736, 1737
గేయములు 1734, 1735
చిత్రకథా వివరణము 1737
చిన వెంగమరాయలు 1768
చెన్నపట్టణం 1728, 1729
చొక్కనాథ నాయడు 1768
జబల్పూరు 1729
తండియార్పేడు 1728
తాతాచారి 1771
తాతాచార్య 1770
తిమ్మన-పుష్పగిరి 1755, 1756
తిమ్మనార్య 1756
తిమ్మయ్య-పుష్పగిరి 1756
తులా కావేరి మహాత్మ్యము 1778, 1779
తోతీనామా—చిలుక కథలు 1738 1740
త్రిపుర సంహారము 1721
దిలారాం—1741
దిలారాం కథ 1740, 1741, 1742, 1777
దేవకీనందన శతకము—1411, 1412

దేవరాజ—1727
దేవరాజ-దళపతి 1726
దొడ్డరాజ 1727
ద్వాత్రింశత్సాల భంజికల కథలు 1775, 1769, 1770
నంజరాజ—కళులె 1726, 1727
నాగపూరు 1729
నామలింగాలు శాసన టీక 1774
నూలి వీరేశ 1721
నృసింహ దండకము 1734, 1735
పంచతంత్ర కథ 1742, 1743
పరంగి కొండ 1729
పాటలు 1721, 1722
పాట్నా 1729
పాలవాయ సత్రం 1728
పుదచ్చేరి 1736
పూరీ 1729
పెద్దపాళెం—1728
పెదవీరరాజు—1745
పొళ్లి 1728
బత్తీసు పుత్రికథలు 1744
బేతాళపంచవింశతి 1746, 1747, 1749, 1751
బొబ్బరయ్య 1770
బాన్గె-సి.పి. 1732, 1733, 1770
భవానీమనోహరవచనములు 1751, 1753, 1754
భాగవత—1756
భాగవతసారము 1755,1778,1779
భానుమద్విజయము 1740
భారతకథాసూచి—1756
భారతకథాసంగ్రహసూచి 1758
భారతసావిత్రి 1736, 1759, 1760
భోజరాజీయము 1761
మదరాసు 1729
మధురమంగము 1768
మధురమంగాపుంశ్చలీ-లీలావిలాసము-1766
మన్నారుకృష్ణశతకము 1134, 1735
మహాభారతకథాసంగ్రహము 1722
మహిశూరసేనాధిప 1727
మాధవరం 1728, 1729
మీర్జాపూరు 1729
మల్లయ్య 1736
రంగనాధోత్తరరామాయణ-కథాసూచి 1757, 1768
రంగనాథద్విపదోత్తరరామాయణము-1722, 1723
రాజారాం 1768
రామకృష్ణమ్మ-కూనంరెడ్డి 1721
రామచంద్రశతకము 1734, 1735
రామచంద్రాష్టకము 1621
రామచతుర్వింశతి 1721
రామరాజు-అమిరపు 1745
రామస్తుతిపద్యములు 1737
రామాయణ 1720
రామాయణసీసమాలిక 1721
రామలింగదండకము 1722
వచనభారతము 1769
వరాహపురాణ 1772, 1773
విక్రమార్కునికథలు 1769
విక్రమార్కచరిత్ర 1770
విజయరాఘవరాయలు-తంజాపూరు-1768
విజయరంగచొక్కనాథభూపాల 1778, 1779
వినోదకథలు 1770
వియ్యమ్మ 1745
విష్ణుపురాణము 1772
వీరన్న-గోలి 1772
వీరరాజు 1726, 1727
వీరరాజు-వాడపల్లి 1770
వెంకటాచలమహాత్మ్యము-వచనము 1772, 1773
వెంకటేశనాయడి సత్రము—1728
వెంకటేశ్వరవచనములు 1773, 1774
వెంకట్రావు—1729
వెంకయ్య-వాడ్రేవు 1745
వెంకోజి 1768

వెలగపూడికావ్యము 1740
వేదాంతవార్త్తికము 1740, 1777
వేమనపద్యములు 1739
శఠకోపవిన్నపములు 1774
శివరాజయోగవచనములు 1726
శుకసప్తతి 1738, 1739, 1745, 1776, 1777
శ్రీరంగమహాత్మ్యము 1778, 1779
సమర్త్తలక్షణము 1722
సర్వేశలింగం-మాజేటి 1736, 1737
సర్వేశలింగంమాదేటి—1743, 1745
సాంబశివవిలాసము 1739
సారంగధరచరిత్ర-ద్విపద 1739,1777
సింహగిరి 1780
సింహగిరినరహరివచనములు 1721, 1779
సింహాచల 1779
సుందరశివ 1745
సురాభాండేశ్వరము 1770, 1772
సోమవీరాయ 1779
హనుమద్దండకము 1722
హాలాస్యమాహాత్మ్యము 1780
హైదరాబాదు 1729